నేటి దినపత్రిక సూర్య
18వ వసంతంలోకి..
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
గురువారం 31 అక్టోబరు 2024 పేజీలు 8



### జగన్, షర్మిల, విజయమ్మ
# అక్రమ ఆస్తులు ప్రజలకు పంచాలి

- వైఎస్ హయాంలో భారీగా పెరిగిన ఆస్తులు
- జగన్‌ను నమ్మి అధికారం ఇస్తే ప్రజల సొమ్ము లూటీ
- కుటుంబ సమస్యను రాజకీయం చేయడం సిగ్గుచేటు
- ప్రకాశం సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- దొనకొండ పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక కృషి
- మార్కాపురం జిల్లా ఏర్పాటుకు సీఎం చంద్రబాబు హామీ
- మీడియాతో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం వెల్లడి

ఒంగోలు, మేజర్‌న్యూస్: వైఎస్ జగన్, షర్మిల, విజయమ్మ అక్రమ ఆస్తులను ప్రజలకు పంచి పెట్టాలని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. నగరంలోని భాగ్యనగర్‌లోని టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో పలు విషయాలు మాట్లాడారు. వైఎస్ కుటుంబం ఆస్తుల విషయంలో వీధిన పడ్డారని ఎద్దేవా చేశారు. వైఎస్ రాజశేఖర్ హాయంలో వారి కుటుంబ ఆస్తులు విపరీతంగా పెరిగాయి. జగన్ అడ్డదారుల్లో ఆస్తులను సమకూర్చారని తెలిపారు. జగన్ నమ్మి అధికారం కట్టపెడితే ప్రజల సొమ్మును లూటీ

మిగతా 3లో

## సమన్వయంతో ముందుకెళదాం

ఎన్డీయే కూటమి పాలన ఆదర్శంగా నిలవాలి

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

ఎన్డీయే కూటమి నేతల సమన్వయ కమిటీ సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి ఆనం


3 లో...




## నేటి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభం

లబ్ధిదారులకు సహకరించాలి

గ్యాస్ పంపిణీదారులకు కలెక్టర్ ఆదేశాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం పొందే విషయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా అన్ని విధాల సహకరించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గ్యాస్ పంపిణీ దారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణతో కలసి వివిధ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా

మిగతా 3లో







## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: మాజీ మంత్రి శిద్దా రాఘవరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా ప్రజలకు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిని పారద్రోలి వెలు గులు అందించే దీపావళి కష్టనష్టాలను అధిగమించి అందరిలో ఆనందం నింపే పండుగ అని పేర్కొన్నారు. ప్రతి లోగిలిలో ఈ దీపావళి పండుగ వెలుగు కాంతులు నింపాలని, మీ కుటుంబాలు ఆనందంతో పండుగ జరుపుకోవాలని, మీ అందరి జీవితాల్లో ఉజ్వల వెలుగులు వుండాలని ఆకాంక్షిస్తూ అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మద్యం ఎమ్మార్పీ ధరలుకే విక్రయించాలి



నిజం పట్నం, మేజర్‌న్యూస్: మద్యం బాటిల్ పై ఉన్న ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు కొనసాగించాలని నగరం ఎక్స్చేంజ్ సీఐ మాటూరి శ్రీరామ్ ప్రసాద్ మద్యం యజమానులకు సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రొబిషన్ మరియు ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ శర్మ, ఒంగోలు ప్రొబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కె. హేమంత్ నాగరాజు (డిపి ఈవో) బాపట్ల ఆదేశాల మేరకు నగరం ఎక్సైజ్ స్టేషన్ నందు నిజాంపట్నం, చెరుకుపల్లి, నగరం, మండలాల్లోనే నూతన మద్యం దుకాణాల యజమానుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ మద్యం బాటిల్స్ పై ఒక్క రూపాయి అదనంగా విక్రయించిన మొదటి తప్పు కింద 5 లక్షల రూపాయలు జరీనామా రెండవసారి మరల అదే తప్పు ఉల్లంగించినట్లయితే షాపు లైసెన్సు రద్దు చేయటం జరుగుతుందని సీఐ తెలిపారు. మద్యం షాపులన్నీ సమయపాలన పాటించాలని లూజుమద్యం విక్రయించరాదని ఎటువంటి అనధికార మద్యాన్ని అమ్మకాలు జరిగినట్లయితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం దుకాణాలలో సీసీ కెమెరాలు పెట్టుకోవాలని ఆయన సూచించారు. నగరం ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎన్ డి పి ఎల్ గంజాయి, నాటు సారా అనదికార మద్యం దుకాణాలు, కల్తీ కల్లు ఉండిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అండర్ లైసెన్న సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల విజయానికి శారీరక, మానసిక దృఢత్వం అవసరం




బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు దీక్షారంభం కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు సూర్యలంక సముద్ర తీర ప్రాంతంలో సేవా కార్యక్రమాన్ని కళాశాలలో అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు సూర్యలంక సముద్ర తీర ప్రాంతం చేరుకుని ప్లాస్టిక్ పదార్థాలను, చెత్తను సేకరించారు. అనంతరం బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి.సి.సాయిబాబు అతిథి ఉపన్యాస కార్యక్రమంలో మాట్లాడారు బాపట్ల వ్యవసాయ కళాశాల బ్రిటీష్ పరిపాలనలో మన దక్షిణ భారత దేశం లోనే రెండవ కళాశాల అని వ్యవసాయ కళాశాల చరిత్ర గొప్పతనాన్ని తెలుపుతూ బాపట్ల ఆంధ్ర రాష్ట్రములో చాలా ప్రాముఖ్యత కలిగిన ప్రాంతం అని బాపట్ల ద్వారానే ఆంధ్రుల చరిత్ర మొదలైంది అని, తెలుగు స్క్రిప్ట్ బాపట్లలో ఉద్భవించింది అని బాపట్ల చరిత్ర తెలియజేశారు. విద్యార్థులు జీవితంలో రాణించాలి అంటే శారీరక, మానసిక దృఢత్వం అవసరం అన్నారు. ఆవిష్కరణలకు నాంది పుస్తక పఠనం అని అన్నారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఓ. ఏ. ఎం. డాక్టర్ యన్. వినోద నిర్వహించిన ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూర్యారావు అంకితభావంతో విధులు నిర్వహించారు: నర్రా



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఉద్యోగ రీత్యా విధులు నిర్వహించడంలో నేరంసూర్యారావు అంకితభావంతో పనిచేశాడని టిడిపి నేత జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య కొనియాడారు. నిజాంపట్నం హార్బర్ పోర్టు భాగంలో కళాసుగా 32 సంవత్సరాలు విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన సూర్యారావు బుధవారం నిజాంపట్నం హార్బర్ పోర్టు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి నర్రా సుబ్బయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని సూర్యరావు భార్య కాంతమ్మ దంపతులను పూలదండలు దృశ్యాలు వాళ్ళతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యారావు ఉద్యోగంలో జాయి జాయిన్ అయినా దగ్గర నుండి నిజాంపట్నంలోనే 32 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించి పై అధికారులతో తోటి సహచరులతో కలిసి మెలిసి అందరి ఆధార అభిమానాలు పొందాలని ఆయన చెప్పారు. మంచితనానికి మారుపేరు సూర్య రావేనని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన శేష జీవితం ఆనందంగా గడపాలని కొనియాడరు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పోర్టు కన్జర్వేటర్ మోకా రామారావు, వెంకటేశ్వరరావు, ముని రెడ్డి, తోటి ఉద్యోగస్తులు, టిడిపి నాయకుడు ఖాదర్ బాబు, గ్రామ ప్రజలు దంపతులను ఘనంగా సత్కరించారు.

## రాష్ట్ర స్థాయి జట్టులో స్థానం దక్కించుకున్న శివనందిని



నగరం, మేజర్‌న్యూస్: ఎస్‌జిఎఫ్ బాల్‌బ్యాడ్మింటన్ అం డర్-17 బాలికల విభాగంలో స్థానిక బాలయేసు ఉన్నత పాఠశాల విద్యార్థి యార్లగడ్డ శివనందిని ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయి జట్టులో స్థానం దక్కించుకుంది. బుధవారం స్థానిక బాలయేసు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎల్సిటామ్, ప్రధానో పాధ్యాయులు సజ్వీలు పాల్గొని విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభ చూపడం అభినందనీయమంటూ శివనందినిని దీవించారు. ఇటీవల ఉమ్మడి గుంటూరు జిల్లాలోని శావల్యాపురం జడ్‌పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ బాల్‌బ్యాడ్మింటన్ అండర్-17 బాలికల విభాగంలో పాఠశాల విద్యార్థి యార్లగడ్డ శివనందిని ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయి జట్టులో స్థానం దక్కించుకోవటంతో పాఠశాల పాలకవర్గం, వ్యాయా మ ఉపాధ్యాయుడు వైవి గోపయ్య, స్టాఫ్ కార్యదర్శి షేక్ మీరా వలి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు అభినందించారు.

## దీపావళి కానుక అందించిన టీడీపీ నాయకులు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని చెరుకుపల్లి గ్రామంలోని ప్రజలకు ఒకటవ తేదీన 98 శాతం పూర్తి చేస్తున్న చెరుకుపల్లి సచివాలయ సిబ్బందిని టిడిపి నాయకులు ఓరుగంటి భావన ఋషి కుమారుడు ఓరుగంటి పూర్ణ దుర్గా లక్ష్మీ శ్రీనివాస్ కలిసి టిడిపి నాయకులు చేతుల మీదగా బుధవారం పంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి దీపావళి కానుక అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, టిడిపి నాయకులు ఎంఆర్కే మూర్తి, విస్సం శెట్టి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, ఓరుగంటి శివ నాగేంద్రం, పెనుమర్తి రత్తయ్య, విన్నకోటి రామారావు, కాటూరి శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి విజయబాబు, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి: ఎస్ఐ



పిట్టల వాని పాలెం, మేజర్‌న్యూస్: దీపావళి పండగ సందర్భంగా బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి అని చందోలు ఎస్ఐ ఆర్.స్వామి శ్రీనివాస్ తెలిపారు. చందోలు పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ ఎక్కడా బాణసంచా పేలుళ్లు జరగకుండా ప్రశాంతంగా దీపావళి పండగ చేసుకునేలా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. బాణసంచా విక్రయాల సమయంలో వ్యాపారులు జాగ్రత్తలు తీసుకోవాలని, సామగ్రి భద్రపరిచిన గొడౌన్లు, దుకాణాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాలని చెప్పారు. ఇసుక, ఫైర్ ఇంజిన్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన డిఎంహెచ్వో డాక్టర్ ఎస్ విజయమ్మ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ. భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందే భారతీయ పండుగలలో ఒకటైన పెద్ద పండుగ దీపావళి అన్నారు. జాతి కుల మత వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగ దివ్య దీప్తుల దీపావళి అని తెలిపారు.

## దీపం పథకం దివ్యాంగులు సద్వినియోగం చేసుకోండి: గోగన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా అక్క చెల్లెలు అన్నద మ్ములైన దివ్యాంగులు ద్వీపం పథకం మూడు ఉచిత సిలిండర్లు సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల జిల్లా జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు కోరారు. బాపట్ల పట్టణం జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ ఈ నెల 29 నుంచి ఎ.న్డీ.ఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం దీపం టు గ్యాస్ సిలిండర్లు మార్చి నెల వరకు బుక్ చేసుకోవచ్చు ఎ.న్డీ.ఏ కూటమి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి,ఆహార పౌరసరఫరాల మంత్రి వీరందరూ తీసుకున్న నిర్ణయానికి దీపావళికి దీపం టు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారు

## విద్యార్థులకు పెట్టి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన: ఎంఈఓ లు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని ఎంఈఓలు శోభా చంద్, శేషు గోపాలం ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండల కేంద్రమైన నిజాంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ విద్యార్థులకు పెట్టే మధ్యాహ్నం భోజనం రుచికారంగా ఉండేలా చూడా లన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీమన్నారాయణ ఉన్నారు. మరియు నిజాంపట్నం ఆక్స్ఫర్డ్ స్కూల్‌కి వెళ్లి ఉపాధ్యాయులకి ఆపార్ మరియు ఎఫ్ ఏ వన్ మార్కుల ఎంట్రీ గురించి చర్చించారు.

## ఘనంగా పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ





కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని పెదగోల్లపాలెం పంచాయతీ పరిధిలోని నక్కలవారిపాలెం గ్రామ దేవత తాడి చెట్టు పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గ్రామస్తుల సహకారంతో నూతన దేవాల యంలో ఘనంగా నిర్వహించారు.

## ఎస్బిఐ జిల్లా రీజినల్ మేనేజర్‌గా ఎస్ గణేశ్వరరావు



బాపట్ల మేజర్‌న్యూస్: ఎస్ బి ఐ ప్రకాశం, బాపట్ల జిల్లాల రీజనల్ మేనేజర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ గణేస్వరరావు బుధవారం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఆయన వెంట బాపట్ల ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ వర్ల ఆనంద్, మేనేజర్ వి శ్రీనివాసరావులు ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎం వెంకటేశ్వరరావు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎం వెంకటేశ్వరరావు బుధవారం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) నుండి అమృతలూరు మండలం మోపర్రు గ్రామానికి చెందిన సబ్బినేని కల్పన అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్ ను వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో రూ.23వేల 400లు మంజూరు చేసి ఉన్నారు. చెక్కు రూపంలో ఆనంద బాబు అందించారు.

## అగ్ని ప్రమాద నిరోధక చర్యలు పై అవగాహన కార్యక్రమం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల క్రీడా ప్రాంగణంలో దీపావళి టపాసుల విక్రయాల దుకాణాలు ఏర్పాటు చేశారు. అగ్నిమాపక శాఖ అధికారి వై వెం కటేశ్వర్లు టపాసుల దుకాణ యజమానులకు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవిస్తే ఎలా ఎదుర్కోవాలి మంటలను అదుపులోకి తీసుకువచ్చే నియంత్రణ చర్యలుపై అవగాహన కల్పించారు. వై వెంకటేశ్వర్లు, షేక్ మూ నాఫ్, గోవర్ధన్ రావు, కృష్ణారెడ్డి, పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ముందుకెళదాం

- చిన్నచిన్న సమస్యలుంటే చర్చించుకుందాం
- ఎన్డీయే కూటమి పాలన ఆదర్శంగా నిలవాలి
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి
- ప్రకాశం సమగ్రాభివృద్ధిలో భాగస్వాములవుదాం
- ఎన్డీయే కూటమి నేతల సమన్వయ కమిటీ సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి ఆనం దిశానిర్దేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ప్రకాశం నేతల సమన్వయ కమిటీ సమావేశం సజావుగా సాగింది. స్థానిక మాగుంట కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరయ్యారు. జిల్లా మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఒంగోలు, గిద్దలూరు, సంతనూతలపాడు, కందుకూరు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, ముత్తుముల అశోక్‌రెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జిలు గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్ బాబు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, రాష్ట్ర అధికార ప్రతినిది రాయపాటి అరుణ, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, తదితరులు హాజరైయ్యారు. జిల్లాలో సమస్యలు, రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

ఈ క్రమంలో నేతలు వారి అభిప్రాయాలను తెలియజేశారు. కూటమి గెలుపు కోసం పని చేసిన జనసేన, బిజేపికి కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని బిజెపి నేతలు కోరారు. ప్రతి నియోజకవర్గంలో ఆ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యే కూటమి నేతలతో కలిసి ముందుకు సాగాలని సభ దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. ఆనం మాట్లాడుతూ ఎన్డీయే కూటమి పాలన అందరికి ఆదర్శం కావాలన్నారు. ఆ దిశగా కూటమి నేతలు ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చిన్న చిన్న సమస్యలు ఉంటే చర్చించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. జిల్లా సమగ్రాభివృద్ధిలో మనందరం భాగస్వాములు కావాలని మంత్రి ఆనం సూచించినట్లు తెలుస్తోంది.

# జగన్, షర్మిల, విజయమ్మ అక్రమ ఆస్తులు ప్రజలకు పంచాలి

**మొదటి పేజీ తరువాయి** చేశారన్నారు. దీంతో వైఎస్ కుటుంబ ఆస్తులు భారీగా పెరిగాయన్నారు. జగన్, షర్మిల, విజయమ్మ ఆస్తుల పంపక విషయాన్ని రాజకీయంగా మలచడం సిగ్గు చేటు అన్నారు. వారి కుటుంబ సమస్యను రోడ్డుకి లాగేరన్నారు. వైఎస్ అక్రమ ఆస్తులను రాష్ట్ర ప్రజలకు పంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రాష్ట్ర ప్రజల సొమ్మును తిరిగి ప్రజలకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. న్‌డిఏ కూటమి ఒంగోలు పార్లమెంట్ సమన్వయ కమిటీ సమావేశం 2 గంటల పాటు ఉత్సాహంగా సాగిందని, సమావేశంలో ఆయా పార్టీల మధ్య సమన్వయం, నియోజకవర్గాలలో నెలకొన్న సమస్యలు, భవిష్యత్తులో అభివృద్ధికి ప్రణాళికలపై చర్చించామన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు సూచించారన్నారు. కేంద్రంలో మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏ కూటమి, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విభజన సమయంలో 7 జిల్లాలు వెనుకబడిన జిల్లాలుగా ఉన్నాయని, ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చామన్నారు. తద్వారా ప్రకాశం జిల్లాకు కేంద్ర నిధులు, ఐదేళ్ళ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రకాశం జిల్లా కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాల నుంచి ఏర్పడినా పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదన్నారు. ప్రకాశం జిల్లాను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి పథకాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత వైసిపి హయాంలో సాగునీటి ప్రాజెక్ట్‌లు నిర్లక్ష్యానికి గురయ్యాయని, వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాలలోని ప్రజలకు తాగునీరు, సాగునీరు లభించేదన్నారు. మంగళవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల నాయుడు వెలిగొండ ప్రాజెక్ట్‌ను సందర్శించి నిర్మాణ పనులను త్వరిగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. దొనకొండలో ప్రభుత్వ భూమి ఉందని, మెరుగైన పారిశ్రామిక విధానంలో అమలు చేస్తామన్నారు. 30 నుంచి 70 శాతం రాయితీలో పరిశ్రమ స్థాపనకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా దొనకొండ నుంచి ప్రధాన రైలు మార్గం ఏర్పాటు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో 8 నియోజకవర్గాలలో ఆరు నియోజకవర్గాలలో కూటమి ఎమ్మెల్యేలు ఉన్నారని, దర్శి, యర్రగొండపాలెంలో ఎమ్మెల్యేలు లేకపోయినా అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గాలలో ప్రజల అవసరాలు తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు, సచివాలయాలు, వాలంటీర్ల శాఖమంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఒంగోలు, గిద్దలూరు, సంతనూతలపాడు, కందుకూరు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, ముత్తుముల అశోక్‌రెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజి, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జిలు గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, రాష్ట్ర అధికార ప్రతినిది రాయపాటి అరుణ, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి** కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దీపం-2 పథకం కింద అర్హులైన పేద కుటుంబాల వారికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించేందుకు ఈనెల 31 నుంచి శ్రీకారం చుట్టనుందన్నారు. జిల్లాలో మొత్తం 49 గ్యాస్ ఏజెన్సీలు ఉండగా 6,82,437 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. ఈ పథకం కింద ఎల్పీజి కనెక్షన్, ఆధార్ నంబరు, బియ్యపు కార్డు, ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతా నంబరు కలిగి ఉన్నవారు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు పొందుటకు అర్హులని, ఈ పథకం దీపావళి పండుగ పురస్కరించుకొని ఈనెల 31 నుండి ప్రారంభమవుతుందన్నారు. ప్రతి రోజు ఎంతమంది గ్యాస్ సిలిండర్ కోసం బుకింగ్ చేసుకున్నారో వారి వివరాలను రోజువారి నివేదికలో పొందుపరచి పంపాలన్నారు. ఈ పథకంపై ఏమైనా అభ్యంతరాలు గాని, సూచనలు గాని, సమస్యలు గానీ ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 1967కు ఫోన్ చేసి తెలపవచ్చన్నారు. పేద ప్రజలకు ఆర్థికంగా మేలు చేకూర్చే ఉద్దేశంతో చేపట్టిన ఈ పథకం లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్హత ఉన్న లబ్దిదారుల్లో ఇంకా ఈకేవైసి చేసుకోని వారుంటే వెంటనే ఈకేవైసి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పద్మశ్రీ, ఐఓసిఎల్ నోడల్ అధికారి భాస్కర్‌రావు, ఐఓసీ, హెచ్పీసీఎల్, బీపీసీఎల్ గ్యాస్ ఏజెన్సీలు పాల్గొన్నారు.

# మెడికల్ నీట్ పిజీ ఎంట్రన్స్ పరీక్షలో బోడాల ప్రీతి ప్రతిభ

## – శివాని పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థినీకి సత్కారం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శివాని పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థిని ఒంగోలు మంగమూరు రోడ్డు విలేకరుల కాలనీకి చెందిన బోడాల ప్రీతి మెడికల్ నీట్ పీజీ ఎంట్రన్స్ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 994 ర్యాంకు 99 .55 శాతం సాధించిన సందర్భంగా పాఠశాల యాజమాన్యం, నాడు బోధించిన ఉపాధ్యాయులు ప్రీతిని అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమం బుధవారం ఎన్జీవో కాలనీలోని శివాని ఇంటర్నేషనల్ స్కూల్ సమావేశ మందిరంలో జరిగింది కరస్పాండెంట్ ఎం. నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో చిన్నతనం నుంచి ప్రీతి చదువులో ముందంజలో ఉందని భవిష్యత్తులో కూడా మంచి డాక్టర్‌గా ఎదిగి సేవలందించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహిత్ ఉపాధ్యాయులు ప్రసన్నకుమారి, బద్రీనాథ్ మంజులత, సరోజినీ, చైతన్య, గురు ప్రసాద్, ప్రవీణ్, ఉమా, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.



# త్రిఘర్షణ షార్ట్ ఫిల్మ్ పోస్టర్ విడుదల

పొదిలి, మేజర్‌న్యూస్ : పొదిలి లోని స్థానిక సాయిబాబా మందిరంలో పొదిలి యువ కళాకారులు రూపొందించిన షార్ట్ ఫిల్మ్ త్రిఘర్షణ ప్రచార చిత్రాన్ని డైరెక్టర్ అసిఫ్, అందులో నటించిన నటినటులు, సాంకేతిక నిపుణులు విడుదల చేశారు. మొదటిగా పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మీడియా సమక్షంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసిఫ్ మాట్లాడుతూ ఈ రోజు సాయంత్రం 6 గంటలకు చఱఅంజూఘఱతీఱఅస్త్ర ఖంఱటచ యూట్యూబ్ ఛానెల్ ద్వారా ట్రైలర్ కూడా విడుదల అవుతుందని పూర్తిగా పొదిలి లోని కళాకారులచే రూపొంచిన ఈ త్రిఘర్షణ షార్ట్ ఫిల్మ్ మరికొద్దీ రోజులలో విడుదల చేస్తామని చూసి అందరూ ఆదరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు మహమ్మద్ రఫీ,రోటి యస్ధన్,మూన్ స్టార్ రఫీ,అశోక్ బండి,సామి రాజా, కిరణ్మయి, మణికంత,మధు,జోసెఫ్ కిషోర్, నయీమ్,అమీన్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : పంటల బీమ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించారు. మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధి కారి ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు లకు రబీ సీజన్లో అవసర మగు ఎరువులను ప్రాథమిక సహకార సొసైటీలు, రైతూసేవ కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంచమని, డయల్ డిఎపి 20-20, యూరియా, 28-28,14-35-14 మొదలగు ఎరువులు శనగ వరి, మిను ము మొదలగు పంటలకు వాడతారని వీటిని రైతులకు సరఫరా చేస్తు ఉన్నామని అన్నారు. ఒంగోలు ఏ డిఏబి రమేష్ బాబు మాట్లాడుతూ పంటల భీమాపథకం శనగ, వరి, మినుము మొదలగు 6రకాల పంటలకు గ్రామ, మండల, జిల్లా యూనిట్ గా అమలుజరుగుతున్నదని, ఈ రబీ -2024 పంట కాలం నుండి రైతులు తమవాటను ఇన్సురన్స్ కంపెనీకి కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ,తగిన ఆధారాలు చూపించ పంటల బీమా పథకానికి నమోదు చేసుకోచ్చని తెలి పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి మోహనరెడ్డి, వెటర్నరీ డాక్టర్ శోభ, వ్యవసాయ విస్తరణ అధికారి అజయ్, వ్యవసాయ సహాయకులు నాగలక్ష్మి మస్త్య సహాయకులు ఆంజనేయులు,సాగ్రీన్ ప్రకృతివ్యవసాయంట్రైనర్ నరసింహులు, మాధురి, అరుణ, మార్కెట్ శాఖ నుంచి కిషోర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ ప్లాంటేషన్ పనులకు అంచనాలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: నీటి సంరక్షణ, ప్లాంటేషన్, పనులకు అంచనాలను రూపొందించాలని ఎంపీడీవో కే.సుందర రామయ్య ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ఫారం పాండు, రూఫ్ వాటర్ స్ట్రక్చర్, ప్లాంటేషన్ ఇంకుడు గుంతలకు పని అంచనాలు వెంటనే తయారు చేయాలన్నారు.ఏపీఓ మురళీ, ఈసీ ప్రసాదు, టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, సీవో వెంకటేశ్వర్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# దీపావళి మందులు విక్రయదారులు జాగ్రత్తలు పాటించాలి

## డి.ఎస్.పి లక్ష్మి నారాయణ



దర్శి, మేజర్‌న్యూస్: దీపావళి మందుల విక్రయదారులు తగు జాగ్రత్తలు పాటించాలని దర్శి ఫస్ట్ ఎస్‌పి లక్ష్మి నారాయణ కోరారు. దర్శి గవర్నమెంట్ హైస్కూల్‌లో దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రాకర్స్ స్టాల్స్‌ను దర్శి డిఎస్పి లక్ష్మి నారాయణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి సబ్ డివిజన్ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపి, స్టాల్స్ నిర్వాహకులు అందరూ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని వినియోగదారు లకు దీపావళి మందులు అమ్ముకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజలందరూ కూడా తగు జాగ్రత్తలు తీసుకొని దీపావళి పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి సీఐ రామారావు, ఎస్సై మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్టూరు ఎంపీడీఓపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : గతంలో మద్దిపాడు మండల ఎంపీడీఓగా పని చేసి ప్రస్తుతం మార్టూరు ఎంపీడీఓగా పని చేస్తున్న వై. శ్రీనివాసరావుపై మండల ఈఓపీఆర్డీ రఘు బాబు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆగస్టు నెలలో తాను విధులకు హాజరైనా తనకు క్వరీలు వేశారని సెప్టెంబర్ నెలలో ఆటెండెన్స్ రిజిస్టర్లో తన పేరు రాసి అంటూ ఇంగ్లీష్ లో రాశారన్నారు. ఏ ప్రభుత్వ కార్యాలయంలో అయినా అటెండెన్స్ రిజిష్టర్ జనవరి నెల నుండి డిసెంబర్ వరకూ ఉంటుందని కానీ ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆగస్టు నెలలో కొత్త రిజిష్టర్ ఏర్పాటచేసి ఈవిధంగా ఆబ్సెంట్ అంటూ అటెండెన్స్ రిజిష్టర్లో నమోదు చేయడం సెప్టెంబర్ నెలకు తన జీతం మంజూరు చేయకుండా క్వరీలు వేయడం పట్ల ఉన్నతాధికారు లకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఏఓ వద్ద ఉండాల్సిన అటెండెన్స్ రిజిష్టర్ను తన వద్ద ఉంచుకుని తన ముందు మాత్రమే సంతకం చేయాలనడం, నిత్యం విధులకు హాజరవుతూ మండలంలో కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్న తనను గైర్హాజరైనట్లు చూపుతు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆయన తెలిపారు. మొదటి నుండి సదరు ఎంపీడీఓ శైలి వివాదాస్పదమే గతంలో ఈఓపీఆర్డీ రూమ్కు తాళం" వేసిన క్రమంలో దిన పత్రికలలో వార్తలు రావడంతో ఉన్నతాధికారులు చివాట్లు పెట్టినా అతనికి చీమకుట్టినట్లు కూడా లేదు. గ్రామ కార్యదర్శులను, సచివాలయ ఉద్యోగులను పీడిస్తూ డబ్బు వసూలు చేసేవాడని పలువరు వాపోయారు. సదరు ఎంపీడీకు ఉద్యోగం చేసే ప్రతి చోట వివాదాస్పదంగా వ్యవహరిస్తూ ఉండడం పరిపాటిగా మారిందని పలువురు ఉద్యోగులు విమర్శలు చేశారు.

# ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు



కొండపి, మేజర్‌న్యూస్: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండపి నియోజకవర్గ ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకుని సంతోషంగా జరుపుకునే వెలుగుల పండుగ దీపావళి అన్నారు. ఒక దీపాన్ని వెలిగించడం ద్వారా మన చుట్టూ ఉన్న చీకట్లను పారద్రోలినట్లుగా ఎన్నికల ముందు ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ 6 హామీల్లో భాగంగా 'దీపం 2.0' పథకంతో ఈ దీపావళి పండుగను మరింత కాంతివంతం చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. తెలుగింటి ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లను ఉచితంగా ఇవ్వడమే ఈ పథకం ముఖ్యోద్దేశ్యమన్నారు. అర్హులైన ఆడబిడ్డలు ఇప్పటికే 'దీపం 2.0' పథకానికి దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇది సంతోషం కలిగించే విషయం. ఈ ఆనంద దీపావళి పండుగ రాష్ట్ర ప్రజల జీవితంలో కొత్త వెలుగు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు సత్య తెలిపారు.

## మంత్రి ఆనంను కలిసిన నాగేశ్వరరావు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఒంగోలులో ఎన్ఎస్‌పి గెస్ట్ హౌస్‌లో ప్రకాశం జిల్లా సమన్వయ కమిటీ సభకి విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రిగా తొలిసారి ఒంగోలుకి వచ్చిన ఆనం నారాయణరెడ్డినీ యర్రగొండపాలెం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరావు, దోర్నాల బీజేపీ మండల అధ్యక్షులు గండి వీరా రెడ్డి కలవటం జరిగింది. ఈ సందర్భంగా యర్రగొండపాలెం బీజేపీ ఇంచార్జ్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం ద్వారా ప్రభుత్వం అందించే ప్రతి పథకం ప్రజలకు చేరాలని వారు కోరారు. అనంతరం శాలువాతో సత్కరించారు.

## మంత్రి ఆనం పర్యటనలో నాగేశ్వరరావు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ అమిత్ అన్సారీయా, ఎస్పి దామోదర్‌ని యర్రగొండపాలెం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరావు, దోర్నాల మండల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి, పెద్దారవీడు బిజెపి అధ్యక్షుడు బొచ్చు కోటిరెడ్డి కలవటం జరిగింది.

## వరద బాధితులకు నష్టపరిహారం చెల్లింపు పై ఆరా తీసిన సీఎం



బాపట్ల, మేజర్‌న్యూస్: వరద బాధితులకు పంటలు, వాహనాలకు సంబంధించిన నష్ట పరిహారం తక్షణమే అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వరద బాధితులకు బీమా నష్టపరిహారం చెల్లింపులపై సంబంధిత కంపెనీలు ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర రాజధాని నుంచి బుధవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. సాంకేతిక సమస్యలతో బీమా కంపెనీలో నుంచి పరిహారం విడుదల కాకపోవడంపై అరా తీశారు.ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి బుధవారం ఒక ప్రకటనలో దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దీపావళి పర్వదినం జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ప్రతి ఒక్కరూ విజయం వైపు అడుగులు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ పర్వదినం ప్రజలందరికీ సుఖ సంతోషాలు, సౌభాగ్యాలు, సంపదలు తీసుకురావాలని, అందరి జీవితాల్లో ఆనందాలు వెల్లి విరియాలని ఆకాంక్షించారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి చీకటిపై వెలుగు చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి అని చీకటిని తరిమికొట్టి వెలుగులను నింపే ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని,ప్రతి ఒక్కరూ ఆనం దోత్సాహాల మధ్య సురక్షితంగా ఈ వెలుగుల పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దీపావళి శుభాకాంక్షలు: జంకె వెంకటరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: దీపావళి పండుగను పురస్కరించు కుని ప్రకాశం జిల్లా ప్రజలకు పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంక ట్ రెడ్డి ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. 'దీపావళి అంటేనే చీకటిపై వెలుగు.. చెడుపై మంచి.. అజ్ఞానంపై జ్ఞానం..దుష్టశక్తులపై దైవ శక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ, అని అన్నారు. దీపావళి సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని కోరుకుంటున్నా' అని జంకె వెంకటరెడ్డి ఆకాంక్షించారు.

## తెదేపా క్రియాశీలక సభ్యత్వం పొందిన భోగి రెడ్డి రమేష్ రెడ్డి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదగా తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత పత్రాన్ని బాపట్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్, సీనియర్ న్యాయవాది భోగి రెడ్డి రమేష్ రెడ్డి కి అందజేశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొని పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ ఏక్తా దివాస్ నిర్వహించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: జాతి ఐక్యతకు పునాదులు వేసిన గొప్ప నాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పరిష్కరించుకుని బుధవారం స్థానిక బాపట్ల పట్టణంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ కె పాల్ కుమార్ పాల్గొన్నారు.స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి పాత బస్టాండ్ కూడలి వరకు ప్రదర్శనగా వెళ్లారు. అనంతరం జాతి ఐక్యతపై విద్యార్థులు, ప్రజలతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. మనమంతా సోదర భావం ఐక్యతతో మెలగాలంటూ విద్యార్థులు చెయ్యి చెయ్యి పట్టుకుని మానవహారం నిర్వహించారు.ప్రజలంతా బేధాభిప్రాయాలను విడిచిపెట్టి జాతీయ ఐక్యత భావంతో మెలగాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. దాస్య శృంఖలాలలో చిక్కుకుని సంక్షోభంలో ఉన్న భారత దేశానికి స్వాతంత్రం కావాలని భగత్ సింగ్ నుంచి మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి గొప్ప నాయకులు ఎన్నో ఉద్యమాలు చేశారని తెలిపారు. రవి అస్తమించని సామ్రాజ్యాన్ని పారదోలిన గొప్ప మహనీయులు భారత్‌లో ఉన్నారని చెప్పారు. స్వాతంత్రం ఇచ్చినట్లు బ్రిటిష్ వారు ప్రకటించినప్పటికీ 500 సంస్థానాలకు అధికారాలు ఇవ్వడంతో ఎన్నో సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు. వందలాది మంది మృత్యువాత పడడంతో ఎంతో చాకచక్యంగా భారత తొలి ఉప ప్రధాని, కేంద్ర హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యవహరించారన్నారు. సంస్థానాలపై సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని ఉక్కుమనిషిగా సైనిక చర్యలతో జాతి ఐక్యతకు బాటలు వేశారని తెలిపారు. ఆయన చూపిన ఐక్యత మార్గంలో భారత్ నడుస్తూ ప్రపంచ దేశాల సరసన ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఏర్పడిందని అభివర్ణిం చారు. జాతి నాయకుల పోరాటాలు, ఉద్యమాల కృషితో దేశం పురోభివృద్ధి లో పయనిస్తుందన్నారు. జాతి మొత్తం ఐక్యతతో మెలగాలని ఆయన సూచించారు. బాపట్ల ఆర్ డి ఓ పి.గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నిమ్జ్, ట్రిపుల్ ఐటి ఏర్పాటు చేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో నిమ్జ్, ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేయాలని ఇన్చార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి వినతి పత్రం అందజేశారు. బుధవారం ఒంగోలులో జరిగిన ఎన్డీఏ కూటమి సమన్వయ సమావేశంలో ఇన్చార్జ్ మంత్రి, ఎండోమెంట్ మినిస్టర్ ఆనం రామ నారాయణరెడ్డి హాజరయ్యారు. కనిగిరి ప్రాంతంలో నిమ్జ్, ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేస్తే వలసలు నివారించడానికి దోహదపడుతుందని అందుకోసం కృషి చేయాలని మంత్రిని కోరారు. కనిగిరిలో ఇవి ఏర్పాటు చేయడం ఎంతో అవసరం అని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# దేవరపు హనుమంతరావుకు అంతిమ వీడ్కోలు



పామూరు, మేజర్‌న్యూస్: రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన దేవరపు హనుమంతరావు ప్రస్థానం ముగిసింది. పామూరు మండలంలోని నుచ్చుపొద గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త టీడీపీ సీనియర్ నాయకులు దేవరపు హనుమంతరావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం దేవరపు హనుమంతరావు భౌతికాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంతిమ యాత్రలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు అభిమానులు కన్నీటి పర్యంతం అయ్యారు. అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో అభిమానులు అనుచరులు రాజకీయ ప్రముఖులు పాల్గొని నివాళి అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి దేవరపు హనుమంతరావు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), సయ్యద్ అమీర్ బాబు, గుంటుపల్లి శ్రీనివాసులు, తిరివీది జనార్ధన్ ,పోక లోకనాథం, యిర్రి కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, ఉప్పు గండ్ల రమేష్, కోటపాటి నరసింహారావు, పిష్ రంతుల్లా, మాధవ, మార్నేని రామకృష్ణ, అభిమానులు అనుచరులు రాజకీయ ప్రముఖులు పాల్గొని బోతికాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# మంత్రి అనగాని అనుచరలమంటూ యువకుల హల్చల్



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అనుచరులమటూ వాహనంపై ఎమ్మెల్యే స్టిక్కర్ తో సంచరిస్తున్న యువకులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు పట్టణ సిఐ మల్లికార్జున రావు తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. గుంటూరుకు చెందిన అభినయ్ అనే వ్యక్తి గత 7 నెలల క్రితం విజయవాడ బీసెంట్ రోడ్డులో స్టిక్కర్లు తయారు చేసే సల్మా అనే వ్యక్తి వద్ద ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పేరుతో కార్ పాస్ ను చేయించాడు. అక్రమంగా తయారుచేసిన ఎమ్మెల్యే అనగాని కార్ పాస్ ను ఏపీ 07 డీఎస్ 8322 నంబర్ గల మహేంద్ర ఎక్స్యువి 500 వాహనానికి వేసుకొని తిరుగుతున్నాడని చెప్పారు. ముద్దాయి అభినయ్ తన కారుతో టోల్గేట్‌ల వద్ద ఎమ్మెల్యే పేరుతో అక్రమంగా డబ్బు చెల్లించకుండా తిరుగుతున్నాడని వివరించారు. అయితే ఈనెల 28వ తేదీన అభినయ్ అనే వ్యక్తి తన స్నేహితులైన చందు, సాంబశివరావు లను వెంటబెట్టుకొని రేపల్లెకు వచ్చాడు. రేపల్లెలో తిరుగుతున్న కారును గమనించిన మంత్రి కార్యాలయ వ్యక్తిగత సహాయకులు యార్లగడ్డ ధర్మ తేజ చూసి సదరు వ్యక్తులను మీరు ఎవరని ప్రశ్నించాడు. అయితే అభినయ్ అతని స్నేహితులు ధర్మతేజను నువ్వు ఎవరు అంటూ దూషించి కారు తీసుకొని వెళ్ళిపోయారని తెలిపారు. వెంటనే స్పందించిన ధర్మ తేజ రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ధర్మ తేజ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన పోలీసులు ముద్దాయిలను పట్టుకొని కారును సీజ్ చేసినట్టు తెలిపారు. ముద్దాయి లపై సిఆర్పి నంబర్ 196/2024 అండర్ సెక్షన్ 336(3), 115(2),351(2), రెడ్ విత్ 3/5 బీఎన్ ఎస్ క్రింద కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ ఎస్.ఐ. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దర్శి అభివృద్ధికి సహకరించండి: మంత్రి ఆనంను కోరిన గొట్టిలక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధి సమావేశంలో దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కార్పొరేషన్ పదవుల్లో జిల్లాకు అధిక ప్రాధాన్యతనిచ్చి మన పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీకీ సీనియర్ నాయకులు లంకా దినకర్‌కి సత్యకి సముచిత స్థానం కల్పించడం ఈ సందర్భంగా నేను వారిని అభినందిస్తూ ఉన్నాను అన్నారు. ప్రకాశం జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రి సీనియర్ అయిన ఆనం రామనారాయణ రెడ్డిని నియమించబడడం ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఆయన అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని నేను విశ్వసిస్తున్నానుఅన్నారు.మా తండ్రి, గొట్టిపాటి నరసయ్య, మా తాత గొట్టిపాటి హనుమంతరావుతో కలిసి పనిచేసిన పెద్దలు రామనారాయణ రెడ్డికి ప్రజల కష్టాలు తెలుసు గ్రౌండ్ లెవెల్‌లో ప్రజలు పడుతున్న బాధలు తెలుసు. అందుకే వెనుకబడిన ప్రకాశం జిల్లాకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రామనారాయణ రెడ్డిని ప్రకాశం జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా నియమించటమంటే అసంపూర్తిగా ఉన్న అనేక ప్రాజెక్టులను పూర్తి చేసుకునేందుకు అభివృద్ధివైపు అడుగులు వేసేందుకు ఆయన కృషి మనకు ఎంతగానో ఉపయోగపడుతుందని నేను భావిస్తున్నాఅన్నారు.ముఖ్యంగా దర్శి ప్రాంతం అంటే తాగు, సాగునీటి వంటి కనీసం మౌళిక సదుపాయాలకు దూరంగా ఉన్నా వెనుకబడిన ప్రాంతం ఓ రకంగా దొనకొండ వంటి మండలాలు కరువు మండలాలుగా ఇప్పటికీ అక్కడి ప్రజలు హైదరాబాదు బెంగళూరు చెన్నైకి ఉపాధి కోసం వలసలు వెళుతుంటారు. మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని తెలియజేసేదేమిటంటే మనం ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు దర్శి ప్రాంతా అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చారు. హామీలను ముందుకు తీసుకు వెళ్లేందుకు మీ ద్వారా ప్రభుత్వం నిధులు మంజూరు చేసి దర్శి ప్రాంతా అభివృద్ధికి సహకరించాలని కోరారు. దర్శి పట్టణంలో నిలిచిపోయిన కోల్డ్ స్టోరేజిని వెంటనే నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

అదేవిధంగా దర్శి పట్టణంలో ప్రతి ఇంటికి కొళాయి ఇస్తామని మనం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ప్రతి ఇంటికి కూడా ఇచ్చి తాగునీరు అందించాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా రోడ్లు, డ్రైన్లు సాగునీటి ప్రాజెక్టులను దర్శి ప్రాంతానికి అందించాల్సి న అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా దేవాదాయ శాఖ మంత్రి అయినా పెద్దలు ఆనం రామనారాయణ రెడ్డికి దర్శి లో ప్రజలు విరాళాలు ఇచ్చి టీటీడీ కళ్యాణ మండపానికి దాదాపు 50 లక్షల రూపాయలు డిపాజిట్ కూడా చేయడం జరిగిందని, దేవాలయ భూమిని కూడా రెండు ఎకరాలు కేటాయించారు అయితే టిటిడి కళ్యాణమండపం 2.30కోట్లతో నిర్మాణానికి గత పాలకులు శిలాఫలకం వేసి పట్టించుకోకుండా వదిలేశారు మీరు మా అందు దయతో మా ప్రజల చిరకాల వాంఛగా ఉన్న టీటీడీ కళ్యాణమండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేసి మండపాన్ని మీ హయాంలో నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు. దీనికి సంబంధించిన వివరాలను గొట్టిపాటి లక్ష్మి మంత్రికి అందచేశారు. అదేవిధంగా కంటి వైద్య శిబిరాలు కూడా నిరంతరం కొనసాగిస్తున్నాం అని ఇలా దర్శి ప్రజల అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని ప్రభుత్వపరంగా మీరు కూడా దర్శి ప్రాంతా అభివృద్ధికి సహకరించాలని గొట్టిపాటి లక్ష్మి కోరారు.

# రెవెన్యూ, అటవీ, సర్వే శాఖలు మరింత సమన్వయంతో పనిచేయాలి

## – జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: కాంపెన్సేషన్ అఫారెస్టేషన్ (సి.ఏ) విషయంలో రెవెన్యూ, అటవీ, సర్వే శాఖలు మరింత సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదేశించారు. ఈ విషయమై బుధవారం సంబంధిత శాఖల అధికారులతో ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రజాప్రయోజనాల కోసం అటవీ భూములు తీసుకునే సందర్భంలో నష్టపరిహారంగా అటవీ శాఖకు ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు ఆయా భూములలో అడవుల పెంపు (సి.ఏ)పై ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ చర్చించారు. జిల్లాలోని పరిస్థితులు, సి.ఏ. కోసం ప్రతిపాదనలు, వాటి సరిహద్దులు, తదితర అంశాలపై ఆయన ఆరా తీశారు. ఈ విధంగా కేటాయించే భూములు ఆక్రమణకు గురికాకుండా నిషేధిత భూముల జాబితాలో పెట్టడంపైనా చర్చించారు. ఆయా విషయాలలో రెవెన్యూ, అటవీ, సర్వే శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, కనిగిరి ఆర్.డి.ఓ. కేశవర్ధన్ రెడ్డి, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ భాషా, అటవీ శాఖ అధికారులు, మద్రిపూడి, పి.సి.పల్లి, కనిగిరి, సి.ఎస్.పురం, వెలిగండ్ల, పుల్లల చెరువు, పెద్దారవీడు, రాచర్ల, దోర్నాల, కొమరోలు, తర్లుపాడు మండలాల తహశీల్దార్లు, భూముల విభాగ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయిస్తే చర్యలు

## జిల్లా ప్రజలు, పోలీస్ సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు: జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరించారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్ట శక్తులపై దైవ శక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండగ దీపావళిని పండుగను జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని, చీకట్లను చెరిపేసే దీపావళి అందరి జీవితాల్లో నూతన కాంతులు నింపాలని, ప్రజలందరి సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని ఆకాక్షించారు. జిల్లాలో బాణసంచా తయారీ, విక్రయ దుకాణాలు తప్పక లైసెన్సు కల్గి ఉండి ప్రభుత్వ నిబంధలనకు లోబడి బాణసంచా అమ్మాలని, షాపుల వద్ద అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, లైసెన్సులు లేకుండా ఎవరైనా టపాసులు తయారుచేసిన, నిల్వ చేసినా, అమ్మినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. దీపావళి రోజున ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్‌కు 101, పోలీస్ డయల్ 100/112 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266లకు తెలియ చెయ్యాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వల సమాచారాన్ని ఉంటే పోలీసులకు తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

**కొన్ని సూచనలు.....**

-నాణ్యమైన, కాలుష్యరహిత టపాసులు కాల్చాలి.

-పిల్లలు టాపాసులుకాల్చేటప్పుడు తప్పకుండా పెద్దలపర్యవేక్షణ ఉండాలి.

-మతాబులు కాల్చే సమయంలో కాటన్ దుస్తులు ధరించాలని, సిల్క్ వస్త్రాలు ధరించరాదు.

-పటాకులను కాల్చేటప్పుడు వాటిని ముఖం,చేతులకు దూరంగా ఉండాలి.

- బాణాసంచా కాల్చే ప్రదేశం చుట్టూ నీరు, ఇసుక ఇతర అగ్నిమాపక సామాగ్రి అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.

- పాత లేదా దెబ్బతిన్న, సగం కాలిన టపాసులను మళ్ళీ వెలిగించే ప్రయత్నం చేయడం, ముట్టుకోవడం ప్రమాదకరం. దయచేసి అలా చేయకండి.

- గాజు సీసాలు, రేకు డబ్బాల్లో బాణసంచా కాల్చడం వంటివి చేయరాదు.

- హాస్పిటల్ వద్ద బాణాసంచా కాల్చరాదు, ప్రజలకు, రోడ్డు వెంబడి వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా టపాసులు కాల్చుకోవాలి.

- పటాకులు కాల్చే ప్రదేశంలో ఇంధనం, వాయు గ్యాస్ సిలిండర్లు ఉండకుండా చూసుకోవాలి.

- పటాకులు కాల్చిన తర్వాత వెంటనే నీటితో ఆర్పివేయాలి.

# మంత్రి ఆనంను కలిసిన విసిరెడ్డి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డిని టిడిపి నాయకులు దర్శి రెండో వార్డు కౌన్సిలర్ విసి రెడ్డి కలిశారు. దర్శిలోని పురాతన అంకాలమ్మ దేవాలయం పునర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి అనం రామనారాయణ రెడ్డిని విసి రెడ్డి కోరారు. ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాసరెడ్డి, దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిఆధ్వర్యంలో ప్రాచీన అంకాలమ్మ తల్లి దేవాలయంపునర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందచేశారు 0.75సెంట్లులో 80 సంవత్సరాలక్రితం దేవాలయం నిర్మించారాని ప్రస్తుతం కులే దశలో ఉన్నదాని నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం మంత్రి రామ్ నారాయణ రెడ్డిని పుష్పంగుచ్చం అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. దర్శికి చెందిన పలువురు టిడిపి నాయకులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు.

# పురపాలక సాధారణ సమావేశంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల వాదోపవాదనలు

**ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి చిత్రపటాలు ఏర్పాటు చేయకపోవటంపై తీవ్ర అభ్యంతరం**

**వీధికుక్కలు, వీధిదీపాలు, వార్డుల్లో సమస్యలపై ఇరుపక్షాల కౌన్సిలర్లు ప్రశ్నలు**

**రూ.41లక్షల అభివృద్ధి పనులకు సభ ఆమోదం**





అద్దంకి మేజర్‌న్యూస్: పురపాలక సాధారణ సమావేశంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం నెలకొంది. వార్డుల్లో నెలకొన్న సమస్యలపై రెండు పక్షాల కౌన్సిలర్ల ప్రశ్నలకు అధికారులు ఇరకాటంలో పడ్డారు. మొత్తం 21 అంశాలను సభ ఆమోదించింది. ఇందులో రూ.41లక్షల విలువైన అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మంత్రి చిత్రపటాల ఏర్పాటులో నిర్లక్ష్యం ఎందుకు? అంటూ తెదేపా కౌన్సిలర్లు మాగులూరి తిరుపతమ్మ, కంపా రజని, షేక్ జాహీరా, అత్తులూరి రమేష్, రంగిశెట్టి సుభాషిణి, మొండితోక సీతమ్మలు ప్రశ్నించారు. రెండు సమావేశాలు నుంచి చిత్రపటాలు ఏర్పాటు చేయాలని చెప్పినా ఆలకించడం లేదంటూ సిబ్బంది తీరును ఎండగట్టారు. 13వ వార్డు కౌన్సిలర్ కొణిజేటి విజయలక్ష్మి మాట్లాడుతూ పురపాలక సిబ్బందికి కౌన్సిలర్లంటే గౌరవం లేదని, దీనికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయన్నారు. మిఠాయిలు మజ్జిగ తాగి వెళ్లేందుకు రాలేదని, ప్రజాసమస్యల గురించి ప్రశ్నించేందుకే వచ్చానన్నారు. పన్నులు చెల్లిస్తున్న ప్రజల సమస్యల్ని తమ దృష్టికితీసుకొస్తున్నట్లు చెప్పా మంత్రి గొట్టిపాటి రవికుమార్ సారథ్యంలో అన్ని వార్డుల్లో సమస్యలు సమానంగా పరిష్కరించమని చెప్పారని, తదనుగుణంగా యంత్రాంగం నడుచుకోవాలన్నారు. వార్డుల్లో చేపట్టిన పనులు అసంపూర్తిగా వదిలేశారంటూ రెండు పక్షాల కౌన్సిలర్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అజెండాలో చూపిస్తున్నారు తప్ప ఆచరణలో వాటిని పట్టించుకోలేదంటూ 14వ వార్డు కౌన్సిలర్ జాహీరా ఘాటుగా ప్రశ్నించారు.

### కుక్కల సంచారం, వీధిదీపాలపై తీవ్రస్థాయిలో ధ్వజం

అద్దంకి పురపాలక సంఘంలో వీధికుక్కల దాడి పెరిగిందని, గత సమావేశంలో వాటిపై నిర్ణయం తీసుకున్నప్పటికీ చర్యలు తీసుకోవటం లేదని తెదేపా కౌన్సిలర్ మాగులురి తిరుపతమ్మ ప్రశ్నించగా మిగిలిన సభ్యులు వంతపలికారు. దీంతోపాటు కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్తు స్థంభాలకు వీధిదీపాలు ఏర్పాటు చేయడం లేదని, ఈకారణంగా రాత్రి సమయాల్లో రహదారులపై నడవడం కష్టంగా మారిందన్నారు. బ్రహ్మానందం కాలనీ రోడ్డులో చిల్లచెట్లు పెరగడంతో పాములు రోడ్డు పైకి వస్తున్నాయని, రహదారిలో తిరగాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ఈవిషయమై పురపాలక కమిషనర్ డి. రవీంద్ర మాట్లాడుతూ దర్శితో కలిసి థియేటర్ ఏర్పాటు చేసి వాటి పునరుత్పత్తిని నిలుపుదల చేయనున్నట్లు చెప్పారు.

వీధిదీపాల కమ్మీలు మార్పు చేయాల్సినందున త్వరలో ఆ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో మేనేజరు శ్రీదేవి, ఏఈ లోకేష్, శానిటరీ ఇన్స్ పెక్టర్ బలరామిరెడ్డి, ప్రణాళికా విభాగం అధికారిణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి విద్యానికేతన్‌లో ముందస్తు దీపావళి వేడుకలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక వాసవి విద్యానికేతన్‌లో బుధవారం ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో డైరెక్టర్, ప్రిన్సిపాల్ కె రంగయ్య, ఏవో రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా పూజ కార్యక్రమం నిర్వహించారు. దీపావళి విశిష్టత గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో కొవ్వొత్తులు వెలిగించి బాలా సంచాలు కాల్చి సంబరాలు సంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి: మాజీ ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నా రాంబాబు ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ముందస్తు దీపావళి వేడుకలను నిర్వహించడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ హెచ్.శ్రీనివాసరెడ్డి పూజ నిర్వహించడం జరిగింది. తరువాత దీపావళి ప్రాముఖ్యతను పిల్లలకు వివరించడం జరిగింది. అనంతరం అందరికీ ముందస్తు దీపావళి వేడుకలను తెలపడం జరిగింది. ఈ వేడుకలో పిల్లల వేషధారణ ఎంతో చూడముచ్చటగా ఉన్నది. ఈ కార్యక్రమంలో భాగంగా నరకాసురుని వధించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు సిహెచ్ ప్రవీణ్ కుమార్ గారు దీపావళి యొక్క ప్రాము ఖ్యతను పిల్లలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయునిలు తల్లిదండ్రులు దీపాలంకరణ చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిప ల్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి, సిహెచ్ ప్రవీణ్ కుమార్, వై.వెం కట్ లక్ష్మి, మాబున్ని, కరీమున్నీసా, రేఖ, మంజు, అంజ లి, రమాదేవి, అభినయ, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## పాఠశాలకు బీరువా బహుకరణ




తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చింతలపాలెం మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాలకు పాఠశాల అవసరాల నిమిత్తం లేళ్ల దీప్తి వారి తండ్రి లేళ్ళ వెంకయ్య జ్ఞాపకార్థం పాఠశాలకు బీరువా బహుకరించారు. మండల విద్యాశాఖ అధికారి జి.సుబ్బయ్య మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి పాఠశాల మౌలిక అవసరాలు తీర్చడం అభినందనీ యమన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సోషల్ మాస్టర్ యస్ అంజిరెడ్డి, ప్రధానోపాధ్యా యులుకే.చంద్రిక, ఉపా ధ్యాయులు ప్రసన్నలక్ష్మి, గ్రామ పెద్దలు లేళ్ళ రాగ స్రవంతి, చల్లాపల్లి సుబ్బా రావు, అంగన్వాడి సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సురక్షిత మంచినీటి ట్యాంకు ప్రారంభోత్సవం




పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలనూతల గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు మంచినీటి కొరకు ఇబ్బంది పడుతున్న విషయం ఎస్సీ కాలనీ పెద్దలు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ దృష్టికి తీసుకొనిరాగా సొసైటీ డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం శేఖర్ త్రాగునీటి బోర్‌ను ఏర్పాటు చేసి వాటర్ ట్యాంక్ కట్టించడం జరిగింది. ఈ సురక్షిత మంచినీటి బోర్ వేయుట కొరకు సహకరించిన విదేశీ దాత అమెరికా దేశం నుంచి విచ్చేసిన స్కాట్ కామ్ పెన్, పెద్దారవీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి యస్.జాన్ సుందరమ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్సవ అనంతరం కలనూతల గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గా మార్కాపురం, డాక్టర్ జి.నారాయణ రావు సివిల్ అసిస్టెంట్ సర్జన్ హైదరాబాద్ నుంచి విచ్చేసి 110 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. తదుపరి రోగులందరికి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాబర్ట్ ఎ.జోసఫ్ హైదరాబాద్, జె.ఎల్ యమ్ సొసైటీ ట్రెజరర్ సునీతా రూత్ బెన్ని, కో ఆర్డినేటర్ యమ్‌యస్ విజయ్ కుమార్, సూపర్వైజర్స్ సింగా ఏసన్న, బుట్టి దిలీప్ కుమార్, భూతపాటి సాల్మన్, తిమ్మిరి బానుచందర్, మాచర్ల కొటేశ్వరావు, కాలనీ పెద్దలు కటికల సాల్మన్, చిలక యోసేపు, చిలక పోలయ్య, కటికల సామేలు, యద్దనపూడి ఆంబ్రోస్, కటికల దావీదు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## భూగర్భ నిధుల కోసం భూమి త్రవ్వకాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ శివారులో భూమిని అక్రమ తవ్వకాలతో శిదిలం చేస్తున్నారని కేవలం భూగర్భ నిధులు ఉన్నాయన్న నెపంతో ఈ త్రవ్వకాలు జరుపుతున్నట్లు స్థానికులు భయాందోళనకు గురవుతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి పీజీ అరుణ్ శాస్త్రి మండల తహసిల్దారు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుప్తనిధుల అన్వేషణలో భాగంగా ఈ త్రవ్వకాలను నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపి స్తున్నారన్నారు. అంతేకాకుండా ఆ ప్రదేశాన్ని సందర్శించిన వారికి దానిపై ప్రచారం చేసిన వారికి ప్రాణహాని ఉందంటూ పుకార్లు ఊర్లో హల్చల్ చేస్తున్నాయని ఆయన తెలిపారు. దీనితో సదరు విషయంపై స్పందించడానికి గ్రామస్తులు గాని స్థానికులు కానీ ఆసక్తి చూపటం లేదని తెలిపారు.కానీ స్థానిక నాయకులు కేవలం మట్టిని త్రవ్వి అమ్ముకోవడానికి మాత్రమే ఈ త్రవ్వకాలు జరిపామంటూ బుకాయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.వీటి వెనక ఉన్న అంతర్యం ఏమిటో తెలుసుకోవాలని గ్రామస్తులకు ఉన్నప్పటికీ ప్రాణ భయంతో ఆ ప్రదేశానికి వెళ్లలేకపోతున్నారని దీనిపై సంబంధిత అధికారులు తగిన విచారణ జరిపి సరైన నిర్ణయం ప్రకటించి ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వాల్సిన అవశ్యకత ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ విషయంపై సత్వరమే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఏ.బి.ఆర్.కళాశాలలో ఎన్. సి.సి.ఆధ్వర్యంలో ఏక్తా దివాస్ కార్యక్రమం




రేపల్లె, మేజర్‌న్యూస్: భారతదేశ ఉక్కుమనిషి గా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఏక్తా దివాస్ గా జరుపుకోవటం సంతోషకరమైన విషయమని ఏ.బి.ఆర్.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి.రవి చంద్ర కుమార్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీ ఏ.బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లె నందు ఎన్. సి.సి. విభాగం వారి ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఏక్తా దివాస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషి గా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ని ఏక్తా దివాస్ గా జరుపుకోవటం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలో రాష్ట్రాల ఏకీకరణ, ఐక్యత కొరకు వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎన్. సి.సి కేర్ టేకర్ కాసుల బాలగురవయ్య ఎన్. సి.సి క్యాడట్లు చే ఏక్తా దివాస్ యొక్క స్ఫూర్తిని చాటే విధంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు పటేల్ జీవిత చరిత్ర పై వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ ఏ. కోటేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ కె. భాస్కర్ రావు, డాక్టర్ ఎమ్ బుజ్జిబా బు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ముసి ఏరులో పడి ఇద్దరు మృతి





టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కారుమంచి గ్రామానికి చెందిన మల్లవరపు సుబ్బారెడ్డి(56), గడియం ఆదిలక్ష్మి(32) ఇరువురు కారు మంచి సమీపంలోనే మూసీ నదిలో ప్రమాదశాత్తు పడి మృతి చెందిన సంఘటన మంగళ వారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై వి.నాగ మల్లేశ్వరరావు తెలిపిన ప్రకారం కారుమంచి గ్రామానికి చెందిన మల్లవరపు సుబ్బారెడ్డి, గడియం ఆదిలక్ష్మి ఇరువురు గేదెలను మేపుకొనుటకై మంగళవారం ఉదయం కారుమంచి గ్రామ సమీపంలోనే ముసి పరిసర ప్రాంతాలకు వెళ్లినట్లు తెలిపారు. ఈ క్రమంలో గేదెలు కనిపించకపో వడంతో మృతురాలు గడియం ఆదిలక్ష్మి తన భర్తకు ఫోన్ చేసి గేదెలు ముసి అవతలకు వెళ్లినవి మేము వెళ్లి వాటిని తీసుకొని వస్తామని చెప్పినట్లు తెలిపారు. కొంత సమయానికి పక్క గ్రామం నుండి గడియం ఆదిలక్ష్మి భర్తకు ఫోన్ చేసి మీ గేదెలు మా వద్ద ఉన్నవి వచ్చి తీసుకెళ్లమని చెప్పుటముతో ఆదిలక్ష్మి భర్త ఆ పక్క గ్రామానికి వెళ్లి గేదెలను తోలు కొచ్చినట్లు తెలిపారు. రాత్రి వరకు గడియం ఆదిలక్ష్మి కొరకు, మల్లవరపు సుబ్బారెడ్డి కొరకు ఎదురుచూసిన కుటుంబ సభ్యులు ఆదిలక్ష్మికి ఫోన్ చేయటంతో స్విచ్ ఆఫ్ అని వస్తుండడంతో అనుమానాలు పెరిగాయి. వెంటనే టంగు టూరు పోలీస్ స్టేషన్‌కి ఫోన్ చేసి బాధిత కుటుంబాలు సమా చారం అందించినట్లు తెలిపారు. విషయం తెలుసు కున్న ఎస్సై వి, నాగమల్లేశ్వరరావు, మండల తహసిల్దార్ ఆంజ నేయులు సంఘటన స్థలాలు చేరుకొని గజ ఈత గాళ్లతో ముసి ఏరులో గాలించుగా మొదట ఆదిలక్ష్మి, తర్వా త సుబ్బారెడ్డి మృతదేహాలను వెలికి తీసినట్లు తెలిపారు. పోస్టుమార్టం రిపోర్ట్ కొరకు మృతదేహాలను ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై వి నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ సంఘటనతో కారుమంచి గ్రామంలో విషాదం నిండుతుంది.

## నాగార్జున రెడ్డికి మోహిద్దీన్ జన్మదిన శుభాకాంక్షలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: వందేళ్లు వర్ధిల్లాలి ప్రజాసేవ కొనసాగించాలి అని గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే నాగార్జున రెడ్డికి వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాగార్జున రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ప్రియతమ నేత వందేళ్లు వర్ధిల్లాలని ఆయన ప్రజాసేవ నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: ఆదిమూలపు



కొండేపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలకు అధికారులకు నాయకులకు, కార్య కర్తలకు, వైయస్సార్ అభిమానులకు, జగనన్న అభిమానులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు దీపావళి పండుగ సందర్భంగా కొండేపి వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి, పిఎసి మెంబర్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## డీఈవో ఎస్ పురుషోత్తంను కలిసిన ఎస్టియు నాయకులు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నూతన విద్యాశాఖాధికారి ఎస్. పురుషోత్తం ను ఎస్ టి యు బాపట్ల జిల్లా శాఖ తరపున మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. డి ఈ ఓ తో జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ విద్యార్థుల ఆటోమేటెడ్ పర్మినెంట్ అక్కడమిక్ అకౌంట్ రిజిస్టర్ పొందు పరచు విషయంలో ప్రధానోపాధ్యాయులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని వారిని ఇబ్బందులకు గురి చేయొద్దని తెలియజేశారు. విద్యాభివృధిలో ఎస్‌టియు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని రాష్ట్రంలో బాపట్ల జిల్లా అగ్రస్థానంలో నిలుపడంలో ఎస్ టి యు వంతు పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రధాన కార్యదర్శి గుడివాడ అమర్నాథ్, బి.వెంకటేశ్వర్లు, నూర్ భాషా సుభాని, పివి నాగరాజు, గవిని శ్రీనివాస్, ఉదయ్ శంకర్,పీలా శివాంజనేయులు, గుడే.రా ంకయ్య, టి.శివయ్య, బి.లక్ష్మీనారా యణ, కె చంద్రయ్య, సిహెచ్ శ్రీనివాస రావు, ఏవి నారాయణ మూర్తి పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణన యాప్ పై శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్య అభివృద్ధి సంస్థ స్కిల్ సెన్సెస్ సర్వేలో భాగంగా బుధవారం స్థానిక కలెక్టరేట్లో నైపుణ్య గణన యాప్ కి సంభంధించి డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫర్ అసిస్టెంట్ లకు,న్యాక్ సిబ్బందికి నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహించటం జరిగింది. ముఖ్య అతిథులుగా రేపల్లె డి ఎల్ డి ఓ పద్మజ, బాపట్ల డి ఎల్ డి ఓ సూవర్త, చీరాల డిఎల్‌డిఓ పద్మావతి, యశ్వంత్ గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కో ఆర్డినేటర్ పాల్గొన్నారు.నైపుణ్యాభివృద్ధి సంస్థ రాష్ట్ర కార్యాలయం నుండి మాస్టర్ ట్రైనర్ గాయత్రి ఈ నైపుణ్య గణన యాప్ గురించి శిక్షణ ఇచ్చారని తెలి య జేశారు బాపట్ల జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి ప్రణయ్.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: సిఐ



దర్శి, మేజర్‌న్యూస్: యువత మత్తు పదార్థాలకు ధూమపానాలకు దూరంగా ఉండాలని దర్శి సీఐ రామారావు కోరారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మాస్టర్స్ కాలేజీలో ఈవ్ టీజింగ్‌కు వ్యతిరేకంగా సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన దర్శి సీఐ రామారావు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఆయన తెలియజేశారు. సమాజంలో చిన్న వయసులోనే యువత చెడు వ్యసనాలకు బానిసై జీవితాలను కోల్పోతున్నారని ఆయన తెలిపారు. అమ్మాయిలపై ఉఘత్యాలకు పాల్పడుతూ ప్రేమ పేరుతో అమ్మాయిలను మోసం చేస్తూ తల్లిదండ్రులకు కుటుంబాలకు చెడ్డ పేరు తీసుకొస్తూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆ వైపుగా మీరు నడవద్దని ఆయన విద్యార్థులను కోరారు. దర్శి ఎస్ఐ మురళి మాట్లాడుతూ కొంతమంది యువకులు అమ్మాయిలను ప్రేమ ప్రేమ పేరుతో మోసం చేస్తూ వారి చదువులు కూడా పక్కన పెట్టేసి ఇటువంటి బాధ్యత లేకుండా సంఘవిద్రోహ కార్యక్రమాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు. యువత మొదటగా చదువు పైన జీవితం పైన శ్రద్ధ వహిస్తూ ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఆ వైపుగా ప్రయాణించాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. చెడు వ్యసనాల వల్ల అమ్మాయిలను ఈవ్ టీజింగ్ చేయడం వల్ల కటకటాల పాలు అవటం తప్ప ఏమీ లేదని ఆయన వివరించారు. ఈ సెమినార్ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రామంజి యాదవ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు స్టాలిన్, ఏ ఐ వై ఎఫ్ మాజీ నాయకులు ఎం రమేష్ బాబు, జూపల్లి కోటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ ఝాన్సీ లక్ష్మీ ఉద్యోగ విరమణ

### – ఘన వీడ్కోలు పలికిన ఉద్యోగులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్‌కు స్పెషల్ కలెక్టర్ (భూ సేకరణ)గా పనిచేస్తున్న కె. ఝాన్సీ లక్ష్మీ బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ప్రకాశం భవనంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో డి.ఆర్.ఓ బి. చిన ఓబులేసు, బాపట్ల ఆర్.డి.ఓ పి.గ్లోరియా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు టి.వి. సునీల్, ఎం.వి.సత్య నారాయణ, తహశీల్దార్లు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. 1990లో డిప్యూటీ తహశీల్దార్ ప్రభుత్వ సర్వీసులో చేరిన ఝాన్సీ లక్ష్మి 34 ఏళ్ల సర్వీసులో ప్రజలకు విశేష సేవలు అందించారని కార్యక్రమంలో పాల్గొన్న అతిధులు కొనియాడారు. ఝాన్సీ లక్ష్మికి భర్త పూర్ణచంద్రరావు, కుమారుడు ఆశిష్, కుమార్తె పూజ ఉన్నారు.

## మద్యం ఎమ్మార్పీ ధరలకే అమ్మాలి

### జిల్లా ఎక్సైజ్ సూపర్నిడెంట్ ఖజా మోహిద్దీన్



పొదిలి, మేజర్‌న్యూస్: మద్యం ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ జిల్లా సూపర్ని నిండెంట్ ఖాజామోహిద్దీన్ సూచించారు. పొదిలి ఎక్సైజ్ స్టేషన్ని బుధవారం ఎక్సైజ్ సూపర్నిడెంట్ షేక్ ఖాజామోహిద్దీన్ సందర్శించారు. ఈ సందర్బంగా స్టేషన్ పనితీరును సమీక్షించారు . ఈ సందర్భముగా పొదిలి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం ఎమ్మార్పి ధరలకే అమ్మేలా చూడాలని, మద్యం బెల్టుషాపులు లేకుండా చూడాలని ఆదేశించారు. నాటు సారా తయారీ స్టేషన్ పరిధిలో లేకుండా చూడాలని ఎన్ డి పిల్ మద్యం స్టేషన్ పరిధిలో ఎక్కడా లేకుండా చూడాలని, తీసుకోవలసిన చర్యల గురించి తెలిపారు. మద్యం షాపుల లైసెన్సీలతో సమావేశం నిర్వహించారు. బెల్టు షాపులు గనుక ఎవరైనా నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేసి వారి లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పొదిలి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మద్యం షాపుల లైసెన్సీ దారులు, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టీ.అరుణకుమారి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వి సైమన్, సిబ్బంది పాల్గొన్నారు.



## రోటరీ ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ళు పంపిణీ

అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో, రోటరీక్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్-వెల్జాన్ ప్రాజెక్ట్ సౌజన్యంతో,అద్దంకిలోని ప్రభుత్వ బాలికల పాఠశాలల లోని ఏడుగురు విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గంగాధరరావు ముఖ్య అతిధిగా హాజరై బాలికల నుద్దేశించి మాట్లాడుతూ రోటరీవారు అందించిన సైకిళ్ళు ఉపయోగించుకొని చదువులో ముందుండాలని క్రమశిక్షణతో మెలగాలని పేర్కొన్నారు. తమ విద్యార్థులకు సైకిళ్ళు ఇచ్చినందులకు ప్రధానోపాధ్యాయులు కటకం శ్రీనివాసరావు రోటరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రోటరీ మహిళా సాధికారత ప్రోగ్రాంలో భాగంగా బాలికావిద్యను ప్రోత్సహించుటకు 49వేల విలువైన ఏడుసైకిళ్ళు అందచేసినట్లు రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అని స్టైంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ, డాక్టర్ దేవపాలన, పిఎల్‌వి నరసింహారావు, పసుపులేటి ఆంజనేయులు, పుట్టంరాజు శ్రీరామ చంద్ర మూర్తి, కాకర్ల వెంకటేశ్వర్లు, అంజాద్ భాషా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత దినోత్సవం



అద్దంకి మేజర్ న్యూస్: సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవం కార్యక్రమాన్ని ఎం పి డి ఓ ఆఫీస్ నందు మండల తహసిల్దార్ శ్రీ చరణ్, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర జండా ఊపి ప్రారంభించారు. ఈర్యాలీ ఎంపీడీవో ఆఫీస్ నుండి పాత బస్టాండ్ మీదుగా బాలికల ఉన్నత పాఠశాల వరకు నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణ యందు విద్యార్థిని విద్యార్థులను సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్ జాతీయ సమైక్యత దినోత్సవం గురించి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. అదేవిధంగా విద్యాశాఖ అధికారులు గంగాధర రావు మరియు సుధాకర్‌రావు, ఉపాధ్యాయులు కూడా జాతీయ సమైక్యత దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ భరత్ కుమార్, పీ డి లు సుబ్బారావు, రాజా, కృష్ణారావు, సి ఆర్ పి లు ఉన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు చందలూరు విద్యార్థి ఎంపిక



దర్శి, మేజర్‌న్యూస్: జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు చందలూరు పాఠశాల విద్యార్థి ఎంపిక అయ్యారు. ఆ పాఠశాలకు చెందిన వై.దయ సాగర్ ఎంపిక అయ్యారు. రేపల్లెలో రాష్ట్రస్థాయి, హ్యాండ్ బాల్ బాయ్స్ విభాగంలో, 26,27,28, తేదీలలో రేపల్లెలో జరిగాయి. ఇందులో మన జిల్లా మూడవ స్థానంలో నిలిచినది, 26 జిల్లాల నుండి, టీములో పాల్గొన్నారు. అందులో అత్యుత్తమ ప్రతిభ కనపరిచినవై దయాసాగర్ జాతీయ జట్టుకి, ఎంపిక అయ్యారు. జార్ఖండ్‌లో జరిగే, జాతీయ జట్టులో, విద్యార్థి పాల్గొని, మన రాష్ట్రానికి మన జిల్లాకి, మన గ్రామానికి స్కూలుకి,మంచి పేరు ప్రతిష్టలు, తేవాలని పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీ గంధం గురు ప్రసాద్, ఆకాంక్షించారు, పాఠశాల పీడి, సోము అంజిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, అభినందించారు. అంకాలమ్మ తల్లి దేవాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఇంచార్జ్ మంత్రిని వి.సి.రెడ్డి కోరారు.

## గల్లంతైన యువకుడి మృత దేహం లభ్యం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలోని సాగర్ కాలువలో గల్లంతు అయిన దొన కొండ మండలం గట్టుమీదపల్లి అశోక్ మృతదేహం బుధవారం లభ్యమైంది. అశోక్, బద్దుల శివ కృష్ణ, కర్నా వెంకట కృష్ణ దర్శికి వచ్చి తమ స్నేహితుడు వెంకటేశ్వర్లు తో మద్యం సేవించి అనంతరం అశోక్ ఈత కొట్టెందుకు కాలువ లోకి దుకాదు. ప్రవాహం ఎక్కువగాతో గల్లంతు అయ్యాడు. అతని మృత దేహాని బయటకు తీశారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ మురళీ తెలిపారు.

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన తేలప్రోలు రమేష్



సంతమాగులూరు మేజర్‌న్యూస్: సంతమాగులూరు మండలం కుందుర్తి గ్రామానికి చెందిన బాపట్ల జిల్లా టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకోవాలని రమేష్ బాబు తెలిపారు. గత వైసిపి పాలనకు భిన్నంగా అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారని జిల్లా ప్రజలు ఈ పండుగను ఆనందంతో జరుపుకోవాలని ఆయన కోరారు

## లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించాలి

### రామ్ నగర్‌లో గ్యాస్ ఏజెన్సీను పరిశీలించిన జేసి గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో దీపం-2 పథకం ద్వారా అర్హులైన గ్యాస్ కనెక్షన్లకు లబ్ధి చేకూర నుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలక్రిష్ణ పేర్కొన్నారు. బుధవారం ఉదయం జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ ఒంగోలు నగరంలోని రాంనగర్‌లో గల ద్వారకామయి గ్యాస్ ఏజెన్సీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం పొందే విషయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా అన్ని విధాల సహకరించాలని గ్యాస్ పంపిణీదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## మండల వీఆర్ఏల సంఘం నూతన కమిటీ ఎన్నిక



పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు మండల వీఆర్ఏల సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వంగులూరులోని తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలో అధ్యక్షుడిగా కవల వీరయ్య, సెక్రెటరీగా బీ.భాగ్యలక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడుగా వలేరు ఇసాక్, ఉపాధ్యక్షుడిగా ఎండ్లూరి ప్రవీణ్, కోశాధికారిగా కె.కోటేశ్వరరావు లను ఎన్నుకున్నారు. వీరితోపాటు కమిటీ సభ్యులుగా కే.సుబ్బారావు, విప్పర్ల పున్నయ్య, పి.మస్తాన్, పి.పిచ్చమ్మ, వి.వీరాంజనేయులు, ఎం.వీరాస్వామి, నూతలపాటి అంజయ్య, కే.బాల కోటయ్య, గోళ్లమూడి నాగయ్య, సంధిపాగు సోమమ్మ, పి.నాగేశ్వరరావు, పాలపర్తి రమణయ్య, అమర్తలూరు తిరుపతయ్య, పి.దాసు, కే.దైవదినం తదితరులను సభ్యులుగా ఎన్నుకున్నారు.

## దీపావళి మందుల వ్యాపారులు నియమ నిబంధనలు పాటించాలి: కనిగిరి ఆర్డీవో



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి విశ్వనాథపురంలో ఏర్పాటుచేసిన దీపావళి ముందుల షాపులను కనిగిరి ఆర్‌డిఓ కేశవవర్ధన్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. నియమ నిబంధనలను తప్పకుండ పాటించాలని, హెచ్చరించారు. పలు సూచనలు చేశారు. వీరితోపాటు తహసిల్దార్ కృష్ణారెడ్డి, ఎస్సై వి. వేమన, ఆర్ ఐ లక్ష్మీ నరసింహారావు, వీఆర్వోలు కిలారి సుబ్బారావు, నారాయణ తదితరులు ఉన్నారు.

## హైస్కూల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవం

పంగులూరు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర సమరయోధులు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ను విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయ సాధనలో నడవాలని పంగులూరు ఎంపీడీవో కే స్వరూపారాణి అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినమును బుధవారం పంగులూరు హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ ఏక్తాదివాస్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో కే స్వరూప రాణి మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ మంచి నాయకత్వ పటిమము ఉన్న నాయకుడని, స్వాతంత్ర పోరాటంలో ప్రజలందరినీ కలుపుకొని తెల్లవారిని ఎదిరించడంలో మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొప్పోలు రమాదేవి, ఈవోఆర్‌డి సుమంత్, ఎంఈఓలు కే. నాగభూషణం, జి.వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి బి.రాంబాబు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇన్‌చార్జ్ మంత్రి ఆనంను కలిసిన కలెక్టర్, ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బుధవారం ఒంగోలు వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, పలువురు అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా అభివృద్ధిపై కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్‌తో మంత్రి చర్చించారు.

## దీపావళి శుభాకాంక్షలు.మంత్రి గొట్టిపాటి



అద్దంకి మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి అని, ప్రజలందరికీ సంపద, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. అజ్ఞానం, అవినీతి, అరాచకం, అహంకారం అనే చీకట్లని చీల్చే వెలుగుల పండుగ దీపావళి అని పేర్కొన్నారు. సమాజంలో చెడు ఏ రూపంలో ఉన్న దానిపై విజయం సాధించడమే అసలైన దీపాల పండుగని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సూపర్ 6 హామీలు అమలులో భాగంగా ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకు మూడు ఉచిత సిలిండర్ల పథకం దీపం 2.0 పథకంతో దీపావళి పండుగను మరింత కాంతివంతం కానుందని ప్రజలు సురక్షితంగా,సంతోషంగా పండుగ జరుపుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆకాంక్షించారు.

## ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలు

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ -**



దర్శి, మేజర్‌న్యూస్: నవ్యంధ్రప్రదేశ్‌ను స్వర్ణంధ్రప్రదేశ్‌గా మారేందుకు కూటమి ప్రభుత్వం బాటలు వేస్తుందని, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి దిశగా చంద్రబాబు పాలన చేస్తున్నారని, చంద్రబాబు సమర్థ పాలనలో రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో కొత్త వెలుగులతో నిండాలని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. ఐదేళ్ల చీకట్లు చీల్చుకుంటూ కొత్త వెలుగుల్లోకి అడుగు పెడుతున్న రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంట్లో ఆనంద దీపావళికి నేడు చంద్రబాబు ఆలోచన దీపం పథకం అమలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఉచితంగా ప్రతి ఏడాది మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలందరికి దీపావళి శుభకాంక్షలు తెలిపారు.

## ప్రకాశం జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



**ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా ప్రజలకు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చికటిని ప్రారద్రోలి వెలుగులు అందించే దీపావళి. కష్టనష్టాలను అధిగమించి అందరిలో ఆనందం నింపే పండుగ దీపావళి పండగ, అందరి జీవితాలలో దీపావళి పండుగ వెలుగు కాంతులు నింపాలని, మీ కుటుంబాలు ఆనందంతో పండుగ జరుపుకోవాలని, మీ అందరి జీవితాలలో ఉజ్వల వెలుగులు వుండాలని ఆకాంక్షిస్తు అందరికి దీపావళికి పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు.

**ఇటీవల మలేషియన్ ఇంటర్నేషనల్ ఓపెన్ మాస్టర్ అథ్లెటిక్స్ చాపియన్ షిప్‌లో భారతదేశం తరపున ఒంగోలు నుండి శ్రీరెడ్డి రామ తులసి బ్రాంజ్ మెడల్ గెలుపొందిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి**



## బాలినేనిని కలిసిన ప్రకాశం జనసేన నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి జనసేన నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డిని బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ప్రకాశం జనసేన నేతలు కలిశారు. మర్యాదపూర్వంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి దీపావళి శుభాకాంక్షలను తెలియజేశారు. ప్రకాశం జిల్లా రాజకీయాలు, జనసేన పార్టీ కార్యక్రమాలు, పవన్‌కళ్యాణ్ ఒంగోలు సభ గురించి జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ చీకటి వంశీ దీప్, ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడబాల నాగేంద్ర యాదవ్, జనసేన నాయకులు కోటా సుధాకర్ బాబు పటాబందుల శ్రీనివాసరావుకి తదితరులు పాల్గొని చర్చించారు.
















## భాష్యం స్కూల్‌లో ముందస్తు దీపావళి సంబరాలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని భాష్యం స్కూల్ నందు ముందస్తు దీపావళి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో అధ్యక్షులుగా ప్రిన్సిపాల్ కె.వి నాగరాజు పాల్గొని దీపావళి అనేది పూర్వం నరకాసురుడు అనే రాక్షసుడు ప్రజలను పీడిస్తూ బాధించేవాడని అటువంటి సమయంలో శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి యుద్ధం చేసి సత్యభామ చేతిలో నరకాసురుడు వధింపబడ్డాడు. ప్రజలంతా దీపాలు వరుసగా ఉంచి వివిధ రకాల బాణాసంచా పేలుస్తూ దీపావళి పండుగను జరుపుకుంటారని ప్రిన్సి పాల్ తెలిపారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాల వేషాధారణలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్ర మంలో లిటిల్ చామ్స్ ఇంచార్జ్ ఎన్.హేమ సుధ, ఉపా ధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ గిద్దలూరు అసెంబ్లీ ఏస్‌సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్ కుమార్తె వివాహం గిద్దలూరు పట్టణములో కొంగల వీడు రోడ్డులో జరిగింది. ఈ వివాహానికి గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా మై నార్టీ మోర్చ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా ఒబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి బాదుల్ల, వేమూరి శ్రీని వాసులు,సురేష్ హాజరై నూతన వధూవరులకు ఆశిస్సులు తెలియ చేసి శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది.

## రైతులు తప్పనిసరిగా పంట బీమా చెల్లించాలి



కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలో వరి మిరప పంటలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా పంట బీమా చెల్లించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.విజయ్ కుమార్ రైతులకు సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెట్లూరు, మూగచింతల గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారి క్షేత్ర స్థాయిలో సిబ్బందితో కలిసి కంది పంటను పరిశీలించి తగు సలహాలు, సూచనలు తెలిపారు. 2024-25 పంట సీజన్లో పంటలు పండిస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్ర మం లో గ్రామ వ్యవసాయ సహాయకులు ఐ.పద్మ, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సంజీవరావు పేట, ఓబులాపురం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలో సంజీవరావు పేట, ఓబులాపురం గ్రామాల్లో మండల వ్యవసాయా ధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలు స్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం కంది పంట కళ్లె నుండి పూత దశలో ఉందని తగు సలహాలు, సూచనలు తెలిపారు. గ్రామ సభ అనంతరం కంది, పత్తి మొదలైన పంటలు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు రవి, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# మొక్కలు పంపిణీ



కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెట్లూరు పంచాయతీ పరిధిలో చౌటపాలెం గ్రామంలో బుధవారం పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యారన్ ఇంధనం కొరకు స్వయంగా కలప ఉత్పత్తి చేసుకొనుటకు పొగాకు రైతులకు అటవి మొక్క జాతులు అయినా టేకు, బాదం, గానుగ, తెల్ల మద్ది, ఉసిరి మొక్కలను పొగాకు రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పొగాకు బ్యారెన్ లైసెన్సు గల ప్రతి రైతుకి 10 మొక్కలను చొప్పున రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పొగాకు బ్యారెన్లులో క్యూరింగ్‌కి ప్రతి రైతు ప్రతి సీజన్ కి 30 నుంచి 40 టన్నుల కలపని ఇందనంగా వాడుతున్నందువలన పర్యావరణం పై విపరీతమైన ఒత్తిడి పడుతుందన్నారు. దాని నివారణ కొరకు పొగాకు బోర్డు ద్వారా ఉచితంగా మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. చౌవటపాలెం గ్రామమును ఈ సంవత్సరం ఆదర్శ గ్రామముగా ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఇది కాక మొక్కల సంరక్షణ గురించి అడువులు సంరక్షణ గురించి పర్యావరణ పరిరక్షణ గురించి రైతులకు వివరించడం జరిగింది. 2024- 25 పంట కాలానికి పొగాకు పంట నియంత్రణ ఆవశ్యకతను పొగాకుతో పాటు వివిధ రకాల ప్రత్యామ్నాయ పంటలైన కంది మిరప శెనగ పండించడం ద్వారా ప్రతికూల వాతావరణ, మార్కెట్లో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు రైతులు ఆర్థికంగా ఏ విధంగా నిలదొక్కుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నం శ్రీనివాసరావు మేనేజరు జిపిఐ లిమిటెడ్ కంపెనీ, మోతిలాల్ పొగాకు రైతులు, పొగాకు బోర్డు క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

## తాడివారిపల్లె, గొల్లపల్లె గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తాడివారిపల్లె, గొల్లపల్లె గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు ఉన్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పద్ధతిని ఈ రబీ నుండి అమలుచెయ్యటం జరుగుతుందని, ఈ పంటల భీమా కి రైతులే వారి వాటా ప్రీమియంను చెల్లించాలని తెలిపారు. ఈ సీజన్‌లో ప్రకాశం జిల్లాలో శనగ, మినుము, వరి, జొన్న, మొక్క జొన్న, ఎండు మిరప పంటలకు పంటల బీమా పథకం కింద వర్తిస్థాయని తెలిపారు. పంటలు భీమా చేయదల్చిన వారు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు, పంట ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ మొదలైనవి తీసుకొని మీ-సేవ, సియస్‌సి సెంటర్, బ్యాంక్ లు మొదలైన చోట పంట భీమా చేసుకోవచ్చని తెలిపారు. పంట భీమా అన్ని పంటలుకి డిసెంబర్ 15 వరకు, వరి పంటకి డిసెంబర్ 31వరకు గడువు తేదీ అని తెలిపారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, తడివారిపల్లె సర్పంచ్ జనుమాల జాన్ రత్నం, ఓబయ్య, రఫీ, ఎయంసి పొదిలి, గ్రామ సహాయక సిబ్బంది దేవేంద్ర, సావిత్రి, రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పరిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం కోసం అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని ఎంపీపీ యెల్లమటి మోహన్రావు తెలియజేశారు, బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశహాలు లోఎంపీపీ యల్లమాటి మోహన రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది.సమావేశంలో మండల గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులు సమావేశంలో విశదీకరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మోహన రావు మా ట్లాడుతూ అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజల కు సేవలందించాలని,గ్రామ పంచాయతీలో సత్వరం పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా వివి ధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరును వివరిం చారు. కార్యక్ర మంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు షేక్ బాజీ, ఎంపీడీవో శ్రీమన్నారాయణ,తహాసిల్దారు సుశీల,ఎం ఈఓ వెం కటేశ్వరరావు, రోజ్లాండ్,ఏవో సునీత,ఈవోపి ఆర్‌డి శేఖ ర్,ఎం పీటీసీలు సర్పంచులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిర్యానీ హెూటల్‌ను ప్రారంభించిన జనసేన ఇన్చార్జి ఇమ్మడి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులో సురేష్ బిర్యాని హెూటల్‌ను మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ నేడుయువత ఉన్నత చదువులు చదువుకొని ఉపాధి లేక చిరు వ్యాపారాల్లో భాగంగా యువకుడైన మువ్వ సురేష్ బిర్యానీ హెూటల్‌ను ఏర్పాటు చేసుకుని, ఇంకా కొంత మందికి హెూటల్లో పనులు కల్పించడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. చదువుకున్న ప్రతి యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించుకోవడం చాలా ఉత్తమమైన సంస్కారం అన్నారు. ఈ కార్యక్రమంలో కాశీనాథ్‌తో పాటు జనసేన పార్టీ మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు. నాయకులు బెల్లంకొండ రామకృష్ణ, హెూటల్ యజమాని మువ్వ సురేష్, డి.రామిరెడ్డి, కే.సునీల్, మహేష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## బిఇసిలో జాతీయ ఐక్యత దినోత్సవం కార్యక్రమం




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవంను ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కార్యక్రమమును ప్రతి సంవత్సరం జరుపుతున్నామని తెలిపారు. భారతదేశం ఏకీకరణ సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. భారతదేశం ఎల్లప్పుడు సమర్ధవంతమైన సున్నితమైన అప్రమత్తంతో ఉంటూ అందరిని కలుపుకునే తత్వంతో అభివృద్ధి చెందాలని పటేల్ కోరుకునే వారని కావున విద్యార్థులు ఆయన స్ఫూర్తితో పూర్తి శక్తి సామర్ధ్యాలు పెంచుకొని దేశ నిర్మాణానికి పాటుపడాలని తెలిపారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి నిరంజన్ బాబు మాట్లాడుతూ భారతదేశం యొక్క రాచరిక రాష్ట్రాలను ఒకే దేశంగా ఏకం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి స్వాతంత్ర్యానంతర దేశం యొక్క గుర్తింపును రూపొందించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఈ కార్యక్రమమునకు కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ కె.రాజేంద్ర, వై శృతి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు చేసికోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని పాత నందయపాలెం గ్రామంలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వాలు కర్లపాలెం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యేపురి భూపతి రావు అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతిరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు త్వరితగతిన పార్టీ సభ్యత్వాలు నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుంచాల వెంక ట శివ నాగి రెడ్డి, బాపట్ల నియోజకవర్గం ఐటిడిపి ఉపాధ్యక్షులు ఆట్ల బాల శంకర్ రెడ్డి,భూత్ ఇంఛార్జి రావి శివరెడ్డి, నాయకులు అక్కల శ్రీనివాస రెడ్డి, పులి చర్ల నరేంద్ర రెడ్డి,రావి గోవిందా రెడ్డి ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలలో ఐక్యత పెంపొందించిన వ్యక్తి పటేల్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: భారతదేశ ప్రజలలో జాతి ఐక్యతను పెంపొందిం చిన వ్యక్తి మాజీ కేంద్ర హెూంశాఖా మంత్రి ,ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ అని తహశీల్దార్ సుందరమ్మ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కర్లపాలెం జడ్పి హైస్కూల్ నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి ర్యాలీ నిర్వహించారు.సర్ధార్ వల్లభాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన ంగా నివాళులర్పించారు. భారత దేశ ఐక్యత ,సమగ్రత ,శ్రేయస్సు కోసం అచ ంచల నిబద్ధతతో పని చేస్తామని విద్యా ర్థులు, అధికారులు, ప్రజాప్రతిని ధులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ డీఓ ఏ. శ్రీనివాసరావు, సర్పంచ్ నక్కా లలిత కుమారి,కార్యదర్శి సునీత ,ఎం ఈఓలు మనోరంజని, విజయశ్రీ, ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ ,విజయ భాస్కరరెడ్డి ,పోలీస్‌రావు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుపై ఎస్సై దాడి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల జాతీయ రహదారి పక్కన కూల్ డ్రింక్ షాప్ లో అక్రమంగా మద్యం అవుతున్న సమాచారం మేరకు.బెల్ట్ షాపుపై పోలీసులు దాడి చేసి 180యంయల్ 11 బాటిళ్ల మద్యాన్ని పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై వి.మహేష్ తెలిపారు. ఎస్ఐ వి.మహేష్ మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపులలో అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ, అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వి.మహేష్ హెచ్చరించారు.

## చింతల, బోడేనాయక్ తండా గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల, బోడేనాయక్ తండా గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న ఈ పంట నమోదు, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, కౌలు రైతు కార్డ్స్, పి.ఎం. కె.ఐ.ఎస్.ఎ.ఎన్. పియం కిసాన్ ఏపీ ఎంఐపి పథకాల గురించి రైతులకు తెలియజేశారు. అలాగే మిరప, ప్రత్తి పంటలను సందర్శించి సస్య రక్షణ చెర్యలు గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఏఏఏ పరిపూర్ణ, ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది రాజ య్య, హనుమంతు, కాశయ్య, హనీమి బాయి, రైతులు పాల్గొన్నారు.

## నవంబర్ ఆరో తేదీలోగా ఓటరుగా నమోదు చేసుకోవాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి 2025 ఫిబ్రవరిలో జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫామ్ 18 పూర్తి చేసి నవంబర్ ఆరవ తేదీలోగా ఓట రుగా నమోదు చేసుకోవాలని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ రామ లక్ష్మి విజ్ఞప్తి చేశారు. బుధవారం తన కార్యాల యంలో మాట్లాడుతూ ఇప్పటివరకు 4 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని, ఇంకా దరఖాస్తులు పెట్టుకొని గ్రాడ్యుయేట్లు ప్రొవిజనల్ సర్టిఫికేట్, ఓటర్ ఐడి కార్డ్, ఆధార్ కార్డ్, రెండు పాస్పర్ట్ ఫొటోస్, ఫారం 18 కి జత చేసి గజిటెడ్ అధికారి సంతకం చేయించి తాసిల్దార్ కార్యాలయంలో గాని, ఆర్డీవో కార్యాలయం గానీ నవం బర్ ఆరో తేదీలోగా అందజేయ వలసింది గా గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఆర్డీవో విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో దీపావళి పండుగ వేడుకలు



రేపల్లే, మేజర్‌న్యూస్:రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం రాష్ట్రీయ ఏక్తా దివస్.. దీపావళి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఏం సుచిత్ర తెలిపారు. ఈ సందర్భంగా రేపల్లె పురపాలక సంఘ పరిధిలోని ఆలీ నగర్ అంగన్వాడి కేంద్రం నందు పిల్లలకు మాజీ ఉప ప్రధాని స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమం ఏక్తా దివస్ గురించి పిల్లలకు వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు సూపర్వైజర్లు పిల్లలు ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా దీపావళి పండుగ ప్రాముఖ్యత గురించి అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సిడిపిఓ సుచిత్ర వివరించారు స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుచిత్ర పలపట్ల రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు జ్యోతి అరుణ వాణిశ్రీ ధనలక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు లో తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ,ర్యాలీ నిర్వహించడం జరిగినది.భారత రత్న,భారత ఉక్కు మనిషి, ఇండియాకు తొలి ఉప ప్రధాని,తొలి రక్షణ,హెూం మంత్రి,సంస్థానముల విలీనీకరణ రూపశిల్పి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరిస్తూ నివాళులు అర్పించడం జరిగినది. అదేవిధంగా భారతరత్న, భారత తొలి మహిళా ప్రధాని,శ్రీమతి ఇందిరా గాంధీ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె సేవ విద్యార్థిని విద్యార్థులకు తెలియచేశారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభకు పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు పులికొండ మల్లికార్జునరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి నీలం దేవరాజ్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం మోరల్ డైరీ వ్రాసిన 81 మంది విద్యార్థులకు సత్యసాయి సేవాసమితి తరపున పెదలంక వెంకటేశ్వర రావు తైవాన్ జామ మొక్కలను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు, చన్నా ఉమామహేశ్వరరావు,లక్ష్మి ప్రసన్న,మురళీధరరావు,శ్రీ సత్య రత్న మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మందు గుండు విక్రయ స్టాల్స్ ప్రారంభం సందడిగా లేని వాతావరణం



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె ప్రభుత్వ జూనియర్ కాలేజ ప్రాంగణంలో దీపావళి పండుగ సందర్భంగా టపాసులు అమ్మే దుకాణదారులు తమ తమ స్టాల్స్ ను బుధవారం సాయంత్రం ప్రారంభించారు ఒకవైపు వర్షం కురవడంతో ప్రాంగణమంతా బురదమయంగా తయారయింది సుమారు 20 షాపులు వారు తాత్కాలికంగా విక్రయ దుకాణాలు ఏర్పాటు చేశారు 31వ తేదీ ఒక రోజే గడువు ఉండటంతో వ్యాపారస్తులు బాణాసంచా దుకాణాలను సిద్ధం చేసుకున్నారు పోలీసు రెవెన్యూ అగ్నిమాపక శాఖ అధికారుల ఆదేశాల మేరకు పట్నంలో 19 షాపులు రూరల్ లో పేటేరు గ్రామంలో మూడు షాపులు కలిపి మొత్తం 22 షాపుల కు అనుమతిస్తూ రెవెన్యూ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో బుధ గురువారాల్లో బాణాసంచా దుకాణాలు స్టాల్స్ గా ఏర్పాటు చేసుకుని విక్రయాలు ప్రారంభించారు ఒక్కరోజే గడువు ఉండడంతో స్టాల్స్ ఏర్పాటు చేసుకున్న నిర్వాహకులు సామాగ్రిని అమ్ముకునేందుకు సిద్ధమయ్యారు బాణా సంచా దుకాణాలు రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు ఒక్కొక్క స్టాల్ వద్ద అగ్నిమాపక శాఖ వారి ఆదేశాల మేరకు ఇసుక బస్తాలు ఆక్సిజన్ సిలిండర్లు వాటర్ డ్రమ్ములు ఏర్పాటు చేశారు మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు పట్టణ సీఐ మల్లికార్జునరావు ఫైర్ స్టేషన్ అధికారి సాంబశివరావు పర్యవేక్షణలో విక్రయ దుకాణాలు వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు..

# పంటల భీమా, బిందు సేద్యంపై రైతులకు అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపట్టిన పొలంపిలుస్తుంది కార్యక్రమం బుధవారం మండలంలోని కోవిలంపాడు,ఆనికాళ్ళపల్లె గ్రామాల్లో నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరు తామువేసిన పంటలకు భీమా చేయించుకోవాలని వాతావరణ పరిస్థితుల వలన పంటలు దెబ్బతింటే ప్రభుత్వం భీమానష్టపరిహారం చెల్లిస్తుందని అదేవిధంగా బిందుసేద్యంతో నీటిని పొదుపు చేయవచ్చని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లో వరి, కంది,ఇతర పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు పంటలు అధిక దిగుబడి సాధించడానికి వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పంటల సస్యరక్షణ చర్యలు వివరించి రైతులు తెగులు సోకిన వెంటనే వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి ముందుగానే తగిన మందులు పిచికారీ చేసుకోవాలని అదేవిధంగా రైతుల సంక్షేమ ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషిచేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఈపంట నమోదు రైతుల పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సంపత్ కుమార్, ఏఇఓ పి.శ్రీని వాసులు, సచివాలయ వ్యవసాయ సిబ్బంది వి.హరీష్, విజయభాస్కర్, పశువైద్య సిబ్బంది అమృత, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మోడరన్ ఐ కేర్ హాస్పిటల్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఉలవపాడులోని శ్రీ సాయి పాఠ శాల నందు విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్న విద్యార్థుల గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు. కంటి చూపు మెరుగు పడుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు హాస్పటల్ వారు విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించారు. శ్రీ సాయి పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఈ శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ ఏడాది మొద టిసారిగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, రానున్న రోజుల్లో మరిన్ని శిబిరాలు నిర్వహిస్తామని ఆమె తెలి పారు. విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యాన్ని కూడా సంర క్షించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఒంగోలు హాస్పిటల్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

# గుజ్జుల సరళ దేవి నగర్‌కు రోడ్లు ఏర్పాటు చేయాలి



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని గుజ్జుల సరళ దేవి నగర్ కు రోడ్లు ఏర్పాటు చేయాలని సిపిఐ నేతలు పట్టణ మేజర్ పంచాయతీ కార్యదర్శి అరవిందకు బుధ వారం వినతిపత్రం అందజేశారు. వర్షం పడితే నడవటానికి అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తక్షణమే రోడ్డు ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌డి మౌలాలి, సిపిఐ మండల కార్యదర్శి పోతల. ప్రభాకర్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2008లో సిపిఐ పోరాట ఫలితంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడం జరిగిందని చాలామంది పేదలు ఇల్లు నిర్మించుకొని అక్కడ నివసిస్తున్నారని వారికి వెంటనే విద్యుత్ సౌకర్యాలు, మంచినీటి వసతి కల్పించాలన్నారు. రోడ్లు కూడా వెంటనే ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో కాలనీ వాసులతో ఉద్యమాలు చేయాల్సి వస్తుందన్నారు. సిపిఐ మండల కార్యదర్శి పి.ప్రభాకర్ సరళ దేవినగర్ వాసులు రమణ య్య, మరియమ్మ, నారా యణమ్మ, సావిత్రమ్మ పాల్గొన్నారు.

## తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: రైతులు సాగు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించే దిశగా కృషి చేయాలని మండలం వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయ్ బాబు అన్నారు. మండలంలోని వడ్డీ వారి పాలెం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకుని పర్యావరణ కాలుష్యం తగ్గించుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ప్రజలకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలను రైతులకు వివరించారు. సమగ్ర ఎరువులు వాడకం గురించి అవగాహన కల్పించారు. అనంతరం పంట పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. వరి పంటలో కలుపు యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు వడ్డీ లక్ష్మోజ గ్రామ వి ఏ ఏ లు సిహెచ్ సుమ. సుప్రజ పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్




చీరాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అక్టోబర్ 31 సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం పురస్కరించుకొని బుధవారం దేవంగపురి గ్రామపంచాయతీలోని బివి అండ్ బిఎన్ హైస్కూల్ ఆవరణలో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్కూల్ పిల్లలతో ప్రతిజ్ఞ చేసి మానవ హారం నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర నాయుడు, తహసిల్దార్ గోపికృష్ణ, ఎంపీడీవో, ఈవో, ఎంఈఓ, పంచాయతీ కార్య దర్శి, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం షాపుల యజమానులతో ఎస్సై సమావేశం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌లో మద్యం షాపులు దక్కించుకున్న యజమానులతో బుధవారం ఎస్సై అజయ్ బాబు సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహించకూడదని, ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని టైం ప్రకారం షాపులు తెరవాలని, క్లోజ్ చేయాలని సూచనలు చేశారు. అలా పాటించని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అజయ్ బాబు హెచ్చరించారు.

## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు షేక్ బడేనాయబ్ రసూల్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వెలుగుల పండుగ దీపావళి ప్రతి ఇంటా కాంతులు నింపాలని కోరుకుంటూ మండల ప్రజలకు, నాయకులకు, కోవిలంపాడు పంచాయతీ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండల టిడిపి యువనాయకులు, కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు షేక్ బడేనాయబ్ రసూల్(చంద్రపూర్, మహారాష్ట్ర) ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటిమీద వెలుగు, చెడుమీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను ప్రతిఇంటా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ప్రజలందరూ సకలశుభాలు సిరిసంపదలు కలిగి అన్నిరంగాల్లో విజయాలు సాధించాలని కోరుకుంటూ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు షేక్ నాయబ్ రసూల్(బడే)అన్నారు.

## లేఅవుట్ ఇళ్లను పరిశీలించిన హౌసింగ్ డిఈ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వామినేటిపాడు గ్రామంలో ప్రభుత్వం కల్పించిన గృహాలను హౌసింగ్ డిఈ ఎస్‌వివి సత్యనారాయణ బుధవారం సందర్శించారు. ఈ గృహాలు ఎందుకు ఆలస్యం అవు తున్నాయి. వాటి గల కారణం ఏమిటి బిల్లులు ఏమైనా రాలేదా పెండింగ్లో ఏమైనా ఉన్నాయా ఇసుకల్లోపమా లబ్ధిదారుల్లో సమస్య అంటూ ఆరా తీశారు. ఎందుకు గల కారణాలు తెలియాలంటే హౌసింగ్ ఏ ఈ సింగును అడిగి తెలుసుకున్నారు. ఈ నిర్మాణం పనులు మార్చి 2025 నాటికి పూర్తి కావాలన్నారు లబ్ధిదారులతో కాసేపు ముఖా ముఖి కార్యక్రమం చేపట్టారు. అయితే ఈ నిర్మాణ పను లు నిర్లక్ష్యం వహించరాదని త్వరగా చేయాలని లేకపోతే వచ్చిన బిల్లు వెనక్కి వెళ్లిపోతాయని ఆయన పలు సల హాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. వీరి వెంట హౌసింగ్ ఏఈతో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

## 2వ రోజు గ్రామీణ యువతకు నైపుణ్యంపై శిక్షణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని జరుగుమల్లి గ్రామంలోని మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆత్మ ప్రకాశం వారి ఆధ్వర్యంలో గ్రామీణ యువతకు బుధవారం రెండో రోజున ఒత్తి నైపుణ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమముకు డిపిడి ఆత్మ ఎం.సుబ్రహ్మణ్యేశ్వరరావ్ అధ్యక్షతన వహించి నిన్నటి శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలు గురించి రైతులతో కాసేపు ముచ్చటించారు. ఈ విధంగా చేయడం వలన నేర్చుకునే అంశాలు బాగా గుర్తుంచుకోవాలని పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా శిక్షణ కేంద్రం సమన్వయకర్త ఎన్ రామ్మోహన్రావు మాట్లాడుతూ రాజీలేని సూత్రాలు పాటించవలసిన అవసరాన్ని రైతులకు గుర్తించాలని అన్నారు. మార్కెటింగ్ సిబ్బంది సిహెచ్ మహేష్ ప్రకృతి వ్యవసాయంలో సార్వతీక సూత్రాలు, రాజీనేని అంశాలు గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళన మహాసభ విజయవంతం చేయాలి

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మాదిగ దండోరా అధ్వర్యంలో నవంబరు 11వతేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న మాదిగల ఆత్మీయ సమ్మేళన మహాసభను విజయవంతం చేయడానికి మాదిగ సోదరులు తరలి రావాలని నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కోఇంఛార్జి జె.పి.రాజు మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని నల్లమడుగుల, ఉప్పలపాడు, పలుగ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా మాదిగల ఆత్మీయ సమ్మేళ మహాసభ కరపత్రాలు ఆవిష్క రించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ముప్పై సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీవర్గీ కరణకు అలుపెరుగని పోరాటంచేసి మాదిగల భవిష్యత్తుకు మార్గదర్శకులై ఎస్సీవర్గీకరణ సాధించిన సందర్భంగా ఒం గోలు నగరంలో విజయోత్సవర్యాలీ ఆత్మీయ సమ్మేళన మహాసభను



విజయవంతం చేయాలని మాదిగ సోదరులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలో పలుగ్రా మా లలో కరపత్రాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మం డల ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ సోదరులు పాల్గొన్నారు.

# శ్రీ గౌతమి డిగ్రీ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల శ్రీ గౌతమి డిగ్రీ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలను మంగళవారము ఘనం గా నిర్వహించారు. విద్యార్థుల ఆటపాటలతో కార్యక్రమము ఆద్యంతము ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమునకు ముఖ్య అతిధిగా కళాశాల డైరెక్టర్ యం వి గారు హాజరై విద్యార్థులకి దిశా నిర్దేశం చేసారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు డిగ్రీ తో పాటు ఉద్యోగకల్పన తమ లక్ష్యం అని తెలియజేసినారు.కళాశాల ప్రిన్సిపాల్ సి .హెచ్ వర ప్రసాద్ ప్రధమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత విద్యా విధానములో డిగ్రీ విద్య ఇంజనీరింగ్ విద్యతో సమానము అని తెలియ చేసినారు. డిగ్రీ తరువాత అనేక కార్పొరేట్ కంపినీలలో ఉద్యోగాలు పొందవచ్చు అని తెలిపినారు. వైస్ ప్రిన్సిపాల్ అచ్యుత్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలో



మొదటి సెమిస్టర్ నుంచి డిగ్రీ సిలబస్ తో పాటు అన్ని పోటీ పరీక్షలకు అవసరమైన ఇంటిగ్రేటెడ్ సిలబస్ భోదించుట తమ ప్రత్యేకత అని తెలియచేసినారు. ఈ కార్యక్రములో కళాశాల అకడమిక్ ఇన్చార్జ్ వడ్లమూడి శ్రీనివాస రావు కొత్త విద్యార్థులకు ఆప్యాయంగా స్వాగతం పలకడమే ఇలాంటి పార్టీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారి సృజనాత్మకతను పెంపొందిస్తాయి అని తెలిపారు.

# దాసళ్లపల్లిలో 47 అర్జీలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసళ్లపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు రీ సర్వే వలన కలిగిన ఇబ్బందులను తెలుసుకొని వారి నుండి అర్జీలు స్వీకరించారు అనంతరం తహశీల్దార్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు గ్రామంలో మొత్తం స్వీకరించిన అర్జీలు 47జాయింట్ ఎల్ పి ఎం 22పట్టాదారు పేరు నమోదు కొరకు 19విస్తీర్ణం సవరణ కొరకు 5పేరు సవరణ కొరకు 1వెరసి 47అర్జీలు స్వీకరించడం జరిగింది. గ్రామ సభకు తహశీల్దార్ దిలీప్ కుమార్ డిప్యూటీ తహశీల్దార్ కిషోర్



కుమార్ రెడ్డి, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ సర్వేయర్ లక్ష్మీ నారాయణ శ్రీనివాసరెడ్డి, అజీష్, గ్రామ రెవెన్యూ అధికారి పరశురాము, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, దాసళ్ళపల్లి గ్రామ సర్పంచ్ ఎల్లావుల రాజమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్కూల్ గేమ్స్ అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన రామాయపట్నం విద్యార్థులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: నవంబర్ 3,4 తేదీల్లో శ్రీకాకుళంలో జరిగే అండర్-17 బాల బాలికల స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని రామాయపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 7 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పి.డి,ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్ బుధవారం తెలిపారు. ఈనెల 25వ తేదీ ఉమ్మడి ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలు కందుకూరు లోని టి.ఆర్.ఆర్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో అండర్-17 బాలుర విభాగంలో షేక్ ఆసిఫ్ ట్రిపుల్ జంప్,జె సంతోష్ హేమర్ త్రో, నవకేష్ పోల్ వల్ట్, శ్రీజోష్ 400 మీటర్స్ హడీల్, బాలికల విభాగంలో 17 టీ అశ్విని హైజంప్, ఎం.అనిత పోల్ వాల్ట్, హేమత్రో,పి ప్రసన్న 100 మెట్ మీటర్స్ హడిల్లో ఎంపికైనారు. వీరు శ్రీకాకుళంలో



జరిగే రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు కె.జీవన్ కుమార్, ఉపాధ్యాయులు సుధాకర్, శ్రీను, సంపత్, వెంకటేశ్వర్లు, ఆనంద్, రాజు, శ్రీను తదితరులు గెలుపొందిన విజేతలకు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని యువకుడు మృతి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలం వల్లూరు ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద మంగళవారం రాత్రి ఒంటిగంట సమయంలో 25 నుండి 30 సంవత్సరాలు వయసు గల గుర్తుతెలియని యువకుడిని గుర్తుతెలియని వాహనం గుద్దటముతో బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే యువకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. చనిపోయిన వ్యక్తి ఆచూకీ తెలిసిన యెడల టంగుటూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

## కందిలో తెగుళ్లను గుర్తించాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల కూటాగుండ్ల మరియు ఉపేంద్రపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కెవి రమణ మాట్లాడుతూ కందిలో వెర్రి తెగులు యాజమాన్య పద్ధతులు రైతులు గుర్తించాలన్నారు. మినుము వేసిన రైతులందరూ కూడా ఎకరాకి 102 రూపాయలు చొప్పున చెల్లించి పంట భీమాను పొందవ లసిందిగా తెలిపారు. అనంతరం కంది పంటపై తగు సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు పాల్గొన్నారు.




## జాబ్ మేళాలో ఉలవపాడు విద్యార్థులు ఎంపిక



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.ఎస్.ఎం ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరంచదువుతున్న 14 మంది విద్యార్థులు ఈనెల 29వ తేదీ దర్శిలో జరిగి న జాబ్ మేళాలో పాల్గొని వివిధ కంపెనీల్లో ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్ సుధారాణి బుధవారం తెలిపారు.ఐసన్ ఎక్స్పిరియన్స్ ఇండియా ప్రైవేట్ లిమి టెడ్ చెన్నై కంపెనీవారు నెలకు 15 వేల వేతనంతో 11 మందిని,అరోరా ఫార్మా కార్పొరేషన్ హైదరాబాద్ వారు నెలకు 25 వేల వేతనంతో ముగ్గురిని ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ జి. సాయి సురేష్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: దద్దాల



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ చీకటిపై వెలుగు చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి అని చీకటిని తరిమికొట్టి వెలుగులను నింపే ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని,ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య సురక్షితంగా ఈ వెలుగుల పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ కనిగిరి నియోజకవర్గం ప్రజలకు వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు అని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.

## కౌన్సిల్ సమావేశంలో టీడీపీ కౌన్సిలర్లు ఆగ్రహం



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అత్యవసర కౌన్సిల్ సమావేశం 11 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా చైర్మన్ జంజనం శ్రీనివాసరావు కౌన్సిల్ సమావేశానికి 20 నిమిషాల ఆలస్యంగా రావడంతో టీడీపీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసీపీ అహంకారంతోనే చైర్మన్ కూటమి ప్రభుత్వంలో నియంతల వ్యవహరిస్తు న్నారని కౌన్సిలర్లు ఆరోపించారు. గత ఆగస్టు 15 న మున్సిపల్ కార్యాలయం లో ఎమ్మెల్యే కొండయ్య 15 నిమిషాల ముందు చేరుకొని జెండా అవిష్కరిస్తే తాను వచ్చే వరకు ఎందుకు ఆగలేదని హడావుడి చేసిన చైర్మన్‌కు ఇప్పుడు సమయపాలన గుర్తు లేదా అంటూ ప్రశ్ని ంచారు. ఈ సమావేశానికి పలు వార్డుల కౌన్సిలర్లు హాజరయ్యారు. కౌన్సిల్లో ఎజెండాలో పొందుపరిచిన పలు అంశాలను కౌన్సిలర్స్ ఏకగ్రీవంగా ఆమో దిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ స్మశాన వాటిక ఆక్రమణలను నివారించాలి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగమూరు అంబేద్కర్ నగర్ స్మశాన వాటిక ఆక్రమణలు నివారించాలని మంగమూరు టిడిపి అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు, మాజీ మండల టిడిపి అధ్యక్షులు నల్లూరి నారాయణ రావు ఆధ్వర్యంలో మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపికృష్ణ, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కొండ. సింగురాజు, కందుల. రామారావు తదితరులు బుధవారం మంగమూరులో జరిగిన రీ సర్వే రెవిన్యూ గ్రామసభలో సంతనూతలపాడు తహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మికి వినతి పత్రం అందజేసి కోరారు. అదేవిధంగా స్థానిక పాపాయి కుంటకు సంబంధించి ఎనిమిది ఎకరాలు 80 సెంట్లు భూమి ఆక్రమణకు గురైందని దీనిపై చర్యలు గైకొనాలని మంగమూరు అంబేద్కర్ కాలనీ నాయకులు కంకణాల. గోపికృష్ణ, కొండ సింగ్ రాజులు తాహసిల్దార్ ఆదిలక్ష్మికి వివరించారు. విచారించి చర్యలు గైకొననున్నట్టు తాహ సిల్దార్ ఆదిలక్ష్మి తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ప్రజలు ఉండాలని ఎంపీడీవో ఎంపీ రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీజన్ వ్యాధులపై మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. జరుగుమల్లి కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాలలో జ్వరాలు సోకిన వారిని గుర్తించి వారి వద్ద నుంచి రక్తనామాలను సేకరించాలని వైద్యాధికారులు తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రధానంగా కాచి చల్లార్చిని తాగితే ఎటువంటి వ్యాధులు రావు అన్నారు. పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధంపై ప్రత్యేక శుద్ధ నిర్వహించాలన్నారు పరిసర పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాల్లో ప్రతి ఇంటిలో తడి చెత్త పొడి చెత్త అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆక్రమణ భూమిని పరిశీలించిన తాసిల్దార్ రజని కుమారి



కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు మండలంలోని పరమడ వీరాయపాలెం గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 8లో ఉన్న భూమిని బుధవారం స్థానిక తాసిల్దార్ రజనీకుమారి రెవిన్యూ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూమి అయినా సర్వేనెంబర్ 8 లో సాగు చేస్తున్న ఆక్రమదారులను గుర్తించి వారి తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభు త్వ భూమిని ఎవరు ఆక్రమించకూడదని అలా ఆక్రమణకు ప్రయత్నిస్తే వారిపై రెవెన్యూ పరమైన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. అలాగే మునీశ్వర ట్రస్ట్ అని ఏర్పాటుచేసిన రేకుల షెడ్లు కొడకా పరిశీలించారు. షెడ్డు పేరుకు మాత్రమే ఏర్పాటు చేశారని ఎంత మాత్రం అది మునిస్వామి గుడి కాదని అక్కడ గోశాల లేదని ఆవులు అసలు లేవని కేవలం భూవిడి సాగు చేసుకుని పంటలు మాత్రమే ఉన్నాయని ఈ విధంగా ఆక్రమణకు గురి అయిన భూమికి సంబంధించిన కబ్జాదారులను వెంటనే తమ కార్యాల యానికి రావలసిందిగా నోటీసులు అందజేస్తామని తెలిపారు.

# సరైన జాగ్రత్తలు పాటిస్తూ పండగ జరుపుకోవాలి: ఎస్పీ



బాపట్ల మేజర్‌న్యూస్: సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో దీపావళి పండుగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలకు సూచించారు.ప్రజలకు,పోలీసు సిబ్బందికి, మీడియా మిత్రులకు ఎస్పీ బుధవారం దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి.. చీకట్లను పారద్రోలి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలు పాటిస్తూ కాల్చాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చిన్నపిల్లలు టపాసులు కాల్చేటప్పుడు తప్పనిసరిగా పెద్ద వాళ్ళు/తల్లితండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. బాణాసంచా కాల్చేటపుడు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఇంటిలోపల బాణాసంచా కల్చరాదన్నారు. టపాకాయలను చేతిలో పెట్టుకొని కాల్చకూడదని, కొవ్వొత్తి, అగరబత్తి లాంటివాటిని టపాకాయలు కాల్చుటకు వినియోగించాల న్నారు. కాలని టపాకాయలను తిరిగి వెలిగించే ప్రయత్నం చేయ కూడదని అది ప్రమాదకరమని హెచ్చరించారు. గాజు సీసాలు, ఇనుప రేకులతో కూడిన డబ్బాలలో బాణసంచా కాల్చడం చాలా ప్రమాదకర మన్నారు. గడ్డి వాములు, గుడెసల వద్ద టపాకాయలు కాల్చరా దన్నారు. టపాసులు కాల్చేటప్పుడు ముందు జాగ్రత్తగా ఎల్లప్పుడు నీటితో నిండిన బకెట్ ను దగ్గర ఉంచు కొనవలెనని సూచించారు. రోడ్డు వెంబడి వెళ్ళే వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా టపాసులు కాల్చుకోవాలన్నారు. వైద్య శాలల వద్ద బాణాసంచా కాల్చరాదన్నారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే డైల్ 100, 101, 112 లకు కాల్ చేసి సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బాణా సంచా విక్రయ దుకాణాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన భద్రత చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా, నిబంధన లకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాల న్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు.

# అపార్ కార్డుపై తల్లిదండ్రులకు అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పామూరు రోడ్డులో ఉన్న సచివాలయం లో బుధవారం సమగ్ర శిక్ష, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మండ్రు రమేష్ బాబు అపార్ కార్డుపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం బాలల కొరకు అపార్ కార్డును రూపొందించాయని దీనిని వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడి కార్డ్ అని పిలుస్తారని తెలిపారు.ప్రతి పాఠశాల విద్యార్థికి ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయించడం దీని ప్రాథమిక లక్ష్యమని అన్నారు.ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్ ) ఐడి అనేది ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేకమైన అపార్ ఐడి ఇవ్వబడుతుంది, ఇది వారి విద్యా పనితీరు, విజయాలు, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందని అవగాహన కలిగిస్తూ విద్యార్థుల కోసం అపార్ ఐడిలను రూపొందించడంపై సంబంధిత అధికారులకు తల్లిదండ్రులు సమ్మతిని తెలపాలని సూచించారు. కార్యక్రమంలో ఎడ్యుకేషన్ సెక్రటరీ షేక్ ఖాజా రసూల్ సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దీపావళి పండుగ జరుపుకోవాలి




రేపల్లే, మేజర్‌న్యూస్: విద్యార్థులు చదువుతో వారు సంపాదించిన విజ్ఞానం దృష్ట్యా అధిక మోతాదులో టపాకాయలు కాల్చడం మంచిది కాదని కరస్పాండెంట్ కుర్రా అవర్ణ ,డైరెక్టర్ కుర్రా మహేష్ సూచించారు. బుధవారం స్థానిక చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీ రామకృష్ణ పబ్లిక్ స్కూల్ నందు దీపావళి సందర్భంగా, విద్యార్థినీ విద్యార్థులు దీపాలను అందంగా అలంకరించి, పువ్వులతో ముగ్గులను తీర్చిదిద్ది, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియ చేసుకుంటూ అలరించారు ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పర్యావరణానికి,వాతావరణం లో పెరిగిన వేడికి, మానవులు సృష్టిస్తున్న కాలుష్యమే కారణమని దివ్వలు నింపే దీపావళిని అందంగా పూలతో రంగురంగుల దీపాలతో అలంకరించుకుని పండుగని జరుపుకోవాలని కోరారు. అధిక మోతాదులో టపాకాయలు కాల్చడం వల్ల,వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం ఏర్పడుతుందని, అది రాబోయే తరాలకు మరింత హానికరమని, పర్యావరణ కాలుష్యం ఇలాగే కొనసాగితే వాతావరణంలోని కార్బన్డయాక్సైడ్ మోతాదు బాగా పెరిగే అవకాశం ఉన్నందున ఎంత తక్కువగా వీలైతే అంత తక్కువగా టపాకాయలను కాల్చుకొని, ఎక్కువగా దీపాలతో, పూలతో, అలంకరణతోనే పండుగ జరుపుకోవడానికి ప్రయత్నించాలని అన్నారు. తద్వారా మనకు తదుపరి తరాల వారికి మంచి పర్యావరణాన్ని అందిం చగలుగుతామని, మనం వైజ్ఞానికంగా ఆలోచించాలని వారు కోరారు. విద్యా ర్థినీ విద్యార్థులందరూ ఇప్పటినుంచే బాధ్యతగా ప్రవర్తిస్తూ జాగ్రత్తగా పండుగని జరుపుకోవాలని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి

### - మాజీ ఎమ్మెల్యే కదిరి



కనిగిరి, మేజర్ న్యూస్: వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతు లు నింపాలని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ఆకాంక్షించారు. దీపావళి సం దర్భంగా కనిగిరి నియోజకవర్గం ప్రజల కు ఆయన శుభాకాంక్షలు తెలిపా రు.చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు.దీపావళి సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని కదిరి బాబురావు ఆకాంక్షించారు.

## ఆధ్యాత్మిక జీవనం ప్రశాంతతతోనే సాధ్యం

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆధ్యాత్మిక జీవనం ప్రశాంతతతోనే సాధ్యమని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి మండలం పోలవరం గ్రామంలో బుధవారం నూతనంగా ప్రారంభించిన మసీద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎన్ని పనుల్లో తలమునకలై ఉన్నా, కాసేపు ప్రశాంతంగా కూర్చోవాలని ప్రతి మనిషికి అనిపిస్తుందని ప్రశాంతత మనసుకు లేపనమని ఆత్మకు ఔషధం అని మానవ జీవితంలో ప్రశాంతత ఎంతో అవస రమని అన్నారు.ప్రశాంతత సీతాకోక చిలుకలా ఎగురుతూ ఉంటుందని దాని వెంట పడితే అది దొరకదని ఒక చోట హాయిగా కూర్చుంటే, వచ్చి వాలుతుం దని అన్నారు.అందుకే దేవాలయం, మసీద్, చర్చి లలో అలసిన మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

# రైజ్‌లో యాంటీ డ్రగ్స్‌పై అవగాహన




ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపములో రైజ్ కృష్ణ సాయి గ్రూప్ విద్యాసంస్థలలో బుధవారం మత్తుపదార్థాల వినియోగము-వాటి నివారణ అను అంశముపై జిల్లా యువజన సంక్షేమశాఖ వారి అనుసంధానముతో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంత రావు తెలియచేశారు.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త గా సైకాలజిస్ట్ విభాగానికి చెందిన డాక్టర్ ఫ్లోరిన్ లైప్, రిమ్స్ ఒంగోలు, డాక్టర్ ఐయేష నూర్, రిమ్స్ ఒంగోలు, యువజన సంక్షేమ శాఖ మేనేజర్ పి.శ్రీమన్నారాయణ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి చేదు వ్యసనాలు ఎలా అలవడతాయి, వాటి వలన ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయి, వాటి నుండి ఎలా బయట పడాలి, లాంటి పలు అంశాలపై విద్యార్థులకు పవర్ పాయింట్ ద్వారా ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు, అంతే కాకుండా విద్యార్థులు తమతోటి విద్యార్థులను మత్తు బానిసలుగా గుర్తించినట్లయితే వెంటనే తమ ఉపాధ్యాయులకు తెలియ చేసి వారిని కాపాడాలని ఇది విద్యార్థులందరి బాధ్యత అని తెలియచేసారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వ హించటంలో రైజ్ కళాశాల ముందుంటుందని, అంతే కాకుండా ఇలాంటి అవగాహనా కార్యక్రమాలను నిర్వహించటానికి రైజ్ కళాశాల వారి ఆహ్వానాన్ని గౌరవించి, కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు ఎన్నో రకాల సూచనలను తెలియచేసినందులకు వారికీ అభినందనలు తెలియచేసారు. కార్యక్రమం ముగింపులో కళాశాల చైర్మన్ ఇస్కాల చినరంగమన్నారు మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యముగా ఇంజనీరింగ్ విద్యార్థులు గడచిన కొద్దీ కాలంగా ఈ లాంటి చేదు వ్యసనాలకు బానిస అవుతున్నారని, తద్వారా వారికి, వారి కుటుంబ సభ్యులకు కూడా చాల ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయని, కనుక విద్యార్థులు ఇది గమనించి కార్యక్రమములో డాక్టర్స్ తెలియచేసిన సూచనలను పాటించి చేదు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సంపత్ కుమార్, అనోహ్ లు పాల్గొన్నారు.

## బాపట్ల నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

### - వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల, మేజర్‌న్యూస్: చీకట్లను పారద్రోలి మరిన్ని కాంతులు నింపాలి ప్రజలందరూ సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో పండుగ జరుపుకోవాలి అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలియజేశారు.సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో దీపావళి పండుగ జరుపుకోవాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రజలకు సూచించారు. ప్రజలకు, పోలీసు సిబ్బందికి, అదికారులకు, ఉద్యోగస్తులకు మీడియా మిత్రులకు ఎమ్మెల్యే దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి చీకట్లను పారద్రోలి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలు పాటిస్తూ కాల్చాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

## వేమవరం, కొప్పెరపాలెంలో 'పొలం పిలుస్తుంది'



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేమవరం,కొప్పరపాలెం గ్రామాలలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు హాజరై పత్తి పంటను పరిశీలించి రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు.ప్రత్తి పంట రెండవ కోతకు గులాబీ పురుగు ఎక్కువగా ఆశించి నష్టం కలిగే అవకాశం ఎక్కువ కాబట్టి రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలనరు.అలాగే ప్రత్తిని మద్దతు ధరకు కాటన్ కార్పొరేషన్ అఫ్ ఇండియా ద్వారా అమ్ముకోవడానికి ఈ పంటలో నమోదైన రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బంది దగ్గర రేజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ, వెంకటేష్, బాషా, వెటర్నరీ అసిస్టెంట్లు, వేమవరం సర్పంచ్ ధూళిపాళ్ళ వెంకట సుబ్బయ్య రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంద్వారా పనులపై అవగాహన



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరుమండలం ఆవులవారిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లంక గ్రామాల్లో ఉపాధి పనులు ఉపాధి హామీ పథకం పనిపై అవగాహన కలిగిస్తున్న ఏపీవో లక్ష్మీ వ్యవసాయ యున్ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి. సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరుపాడు రెవెన్యూ సదస్సులో 80 అర్జీలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సద స్సులు ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని మండల ఎమ్మార్వో బి.జనార్దన్ పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిధిలోని చిలుకూరుపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో పలు రెవెన్యూ సమస్యలపై సుమారు 80 అర్జీలు వచ్చినాయని ఎమ్మార్వో తెలిపారు. వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీ లించి వీలైనంత త్వరలో సమస్యను పరిష్కారం మార్గం కు కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# ఐదు కోట్ల 83 లక్షల 18 వేల రూపాయలతో అభివృద్ధి పనులు





రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులకు ఐదు కోట్ల 83 లక్షల 18 వేల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ తెలిపారు. బుధవారం రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎజెండాలో పొందుపరిచిన 35 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. గత కౌన్సిల్లో ఆమోదించిన టెండర్లను రద్దు చేశారు. కొత్తగా అభివృద్ధి పనులను ఈ సమావేశంలో ఆమోదించడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ డి ఈ ఈ గా మాచర్ల పురపాల క సంఘం నుండి బదిలీపై రేపల్లె మున్సిపాలిటీకి వచ్చిన ఓలేటి మధుసూదన్ రావును కౌన్సిల్ సభ్యులకు పరిచయం చేశారు. వార్డులలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులు, సిసి రోడ్లు, డ్రైన్లు, వీధిలైట్లు, వంటి పనులకు 15వ ఆర్థిక సంఘం మంజూరు చేసిన నిధులు మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు ఎంపీ నిధుల నుండి మంజూరు చేసిన నిధులు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మంజూరు చేసిన నిధులతో పట్నంలో అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కౌన్సిల్ సభ్యులు సమావేశంలో ఆమోదించారు. నిధులు మంజూరు చేసిన మంత్రి సత్య ప్రసాద్ కు, మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణరావుకు, కౌన్సిల్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పట్నంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను 30 లక్షల రూపాయలతో పూడిక తీసేందుకు నిధులు మంజూరు చేస్తూ పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని కౌన్సిల్ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు, మేనేజర్ ఎన్ ఏవి శివప్రసాద్, డి ఈ ఈ మధుసూదన్ రావు, ఏఈలు శామ్యూల్, రోహిణి, శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, రెవిన్యూ అధికారి రత్నాంజలి, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, కౌన్సిల్ సభ్యులు, కో -ఆప్షన్ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట : కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుండి సింగిల్ విండో ద్వారా అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశపు హాలులో బుధవారం జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారని, ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా జిల్లాను పారిశ్రామికరంగంలో రాష్ట్రంలో ముందువరుసలో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సింగిల్ విండో పథకంలో జిల్లాలో 2023 నవంబర్ మాసం నుండి 2024 ఈ మాసం వరకు పరిశ్రమ ఏర్పాటుకు 2939 దరఖాస్తులు అందగా వాటిలో 2924 దరఖాస్తులు ఆమోదించడం జరిగిందన్నారు. పరిశ్రమల ప్రోత్సాహకాలకు సంబంధించి 399 దరఖాస్తులు రాగా 384 దరఖాస్తులు సిఫారస్సు చేస్తూ 6.95 కోట్ల రూపాయలు ప్రోత్సకాలు అందించేలా సిఫారస్సు చేస్తూ, 15 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు, డీఆర్డీఏ పిడి వసుం ధర, ఉప రవాణా కమీషనర్ సుశీల, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాఘవ రెడ్డి, ఎల్డిఎం రమేష్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మదన్ మోహన్, ఎపిఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్.ఈ వెంకటేశ్వర్లు, గ్రౌండ్ వాటర్ డిడి విద్యా సాగర్, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా ర్యాలీ



కొల్లూరు, మేజర్‌న్యూస్ : సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన కొల్లూరులో జిల్లా పరిషత్తు బాలురు, బాలికల విభాగాల పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొల్లూరు బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు ఎంపీడీవో నరసింహారావు, ఈ ఓ పి ఆర్ డి సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల చీకటి నుండి కొత్త వెలుగులోకి రాష్ట్ర ప్రజలు

### - అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ఐదేళ్ల చీకటిని చీల్చుకుంటూ కొత్త వెలుగులోకి అడుగుపెడుతున్న బాపట్ల నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు బిజెపి నాయకుడు ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్. కొత్త న్యాయకత్వంలో కొత్త లక్ష్యాలతో అభివృద్ధి బాటలో బాపట్ల ముందుకు సాగుతున్న తరుణంలో వస్తున్న ఈ దీపావళి పండుగ బాపట్ల ప్రజల జీవితాల్లో ఆనందం ఐశ్వర్యం ఆరోగ్యం తేవాలని ఆకాంక్షించారు.

# స్కూటీని ఢీ కొన్న కారు- వ్యక్తి మృతి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: కారు స్కూటీని ఢీకొట్టిన ప్రమాదంలో లారీ డ్రైవర్ అక్కడక్కడే మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం చీమకుర్తి మండలం చంద్రపాడు గ్రామానికి చెందిన బత్తిన కృష్ణమూర్తి (65) మద్దిపాడు మండలం, పెద కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆవిడను వివాహం చేసుకోవడం జరిగింది. వృత్తిరీత్యా మృతుడు లారీ డ్రైవర్గా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గత 15 సంవత్సరాలుగా పెద్దకొత్తపల్లి గ్రామం నందు నివాస ఉంటున్నారు. బుధవారం నాడు మద్దిపాడు లో తన విధులు నిర్వహించుకొని తిరిగి పెద్దకొత్తపల్లి వెళ్లే క్రమంలో కొష్టాలు సెంటర్ వద్ద జాతీయ రహదారిని స్కూటీపై దాటే క్రమంలో మేదరమెట్ల వైపు నుంచి ఒంగోలు వెళ్లే కారు అతివేగంగా ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయి అధిక రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రధానంగా రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ హెల్మెట్ ధరించకపోవడం చనిపోవడానికి కారణమైతే, మరోపక్క జాతీ రహదారిపై పోలీస్ అధికారులు స్టాపర్ బోర్డులు ఏర్పాటు చేయబోవటమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. మంచితనానికి మారుపేరుగా అందరికి ఆప్యాయంగా పలకరిస్తూ తనదైన శైలిలో మంచితనంగా ఉంటూ పేరు సంపాదించారు. ఆయన మృతి చెందారని తెలియటంతో గ్రామస్తులు వచ్చి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఆర్తనాదాలు మిన్నంటాయి వారి రోదనలు ఆపటం ఎవరి తరం కాలేదు.

# సోక్ పిట్‌ల నిర్మాణాలకు పోత్సాహం ఇద్దాం: డ్వామా పీడీ జి.జోసఫ్ కుమార్



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగు పడాలంటే సోక్పిట్ల కు ప్రోత్సాహాన్ని అందిద్దా మని డ్వామా పీడీ. జి జోసఫ్ కుమార్ అన్నారు. పంచా యతీ కార్యదర్శుల విధులలో ముఖ్య మైన త్రాగునీరు, పారిశుధ్యంలకు అత్యంత ప్రాధాన్యత ఉందని ఆయన అన్నారు. సాధారణంగా గ్రామాలలో మురుగునీరు వెళ్లే కాలు వల వద్దే మహిళలు గొడవలు పడుతుం టారని అటువంటి సమస్యలను అధిగమిం చడానికి సోక్పిట్‌ల నిర్మాణం సరైన నిర్ణయమని అన్నారు. ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఆజీఎస్ ద్వారా సోక్ పిట్ల నిర్మాణానికి పెద్ద పీట వేసిందని ఆయన తెలిపారు. అంతే కాకుండా ఎంజీఎన్ఆర్ఆజీఎస్ పథకం ద్వారా రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలకు, రైతులకోసం ఫాడర్ పాండ్స్ నిర్మాణం, క్యాటిల్ షెడ్ల నిర్మానాలకు భారీగా పోత్సాహాన్ని అందిస్తుందని అన్నారు. వీటి వలన గ్రామాలలో పలువురికి ఉపయోగం ఉంటుందని ఇటువంటి పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు గ్రామస్తులకు అవగాహన కల్పించి వారికి లబ్ది చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన గ్రామ కార్యదర్శులను కోరారు. ఫీల్డ్ అసిస్టెం ట్లు వారి గ్రామాలలో జరుగుతున్న ఎంజీఎన్ ఆర్ఈ జీఎస్ పనుల వివరా లు గ్రామ కార్యదర్శుల నోటీసులో ఉంటాలన్నారు. గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి సోక్ పిట్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. కార్యక్ర్మంలో వారి వెంట ఎంపీడీఓ వి.జ్యోతి ఏపీడీ.వెం కటస్వామి, ఈఓపీఆర్డీ రఘుబాబు, ఏపీఓ ధనంజయ, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.